# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

23.10.2025
గురువారం Thursday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 122

పేజీలు : 8
Pages : 8

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

**ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు**

**ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి**

**ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి**

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 22:** గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.

మిగతా 2 లో



- సీఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

# ఆర్టీఏ చెక్‌పోస్టుల ఎత్తివేత




**హైదరాబాద్, అక్టోబర్ 22 :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద

మిగతా 2 లో



03

## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఈసీ



## బంగాళాఖాతంలో అల్పపీడనం

02

నాలుగు రోజుల పాటు తెలికపాటి నుంచి భారీ వర్షాలు

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

బీసీ రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికలపై చర్చ

కీలక నీర్ణయాలు తీసుకునే అవకాశం



03

తెలంగాణ మంత్రి వర్గం సీఎం అధ్యక్షతన గురువారం సచివాయలంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం కానుంది. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది.



02

## సకాలంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన గిరిజన శాఖ కార్యదర్శి

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్లా?

బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?

బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు

కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

03





03

## గాలి మాటలతో ఎంతకాలం మోసం

- మాటలు ఘనం.. ఆచరణలో శూన్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



## రాజన్న దర్శనాలు నిలిపివేత

ఆలయ అధికారులపై భక్తులు ఆగ్రహం

దూరప్రాంతాల నుంచి వచ్చామని విన్నపం

03

## సృష్టి కేసులో ఈడీ దూకుడు

- చైల్డ్ ట్రాఫికింగ్, మనీలాండరింగ్‌పై చంచల్‌గూడ జైలులో నిందితులతో విచారణ

02



## బాలిక కిడ్నాప్, అత్యాచారం

నిందితుడికి 32 ఏండ్ల జైలు

నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

వివరాలు 2వ పేజీలో



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..




# సకాలంలో మేడారం జాతర ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన గిరిజన శాఖ కార్యదర్శి

**హైదరాబాద్, అక్టోబర్ 22:** మేడారం మహాజాతర ఏర్పాట్లపై సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ఎ÷-లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారితో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్?3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించనున్నారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కచ్చా నుండి డబుల్ లేన్ రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్‌లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్/బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోవ్మెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క?సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని శ్రీ సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. మావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సృష్టి కేసులో ఈడీ దూకుడు

**హైదరాబాద్, అక్టోబర్ 22:** రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమత్రపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమత్రా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమత్రా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హావాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమత్రా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

# బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో 32 ఏళ్ల జైలు

**నల్లగొండ, అక్టోబర్ 22:** పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్‌పై అత్యాచారం కేసులో దోషికి 32యేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 75వేల రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ఇంఛార్జ్ జడ్జి రోజారమణి తీర్పును వెలువరించింది. 2022 లో నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఈతీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2022 సెప్టెంబర్ 20న నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం కు చెందిన బాలిక నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌నకు గురైంది. పోలీసుల విచారణలో పానగల్ కు చెందిన గురిజాలా చందు ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో చందుపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పీఎస్ లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దఫాలుగా కేసు విచారణ చేపట్టిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు.. తుది తీర్పును బుధవారం వెలువరించింది. సాక్ష్యాలు విన్న తర్వాత తుది తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి.. నిందితుడు చందూను దోషిగా తేల్చింది.. అతనికి 32ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 75వేల రూపాయల జరిమానా తోపాటు బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది.



# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి




బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.



# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

మొదటి పేజీ తరువాయి

నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రౌడీషీటర్ వేధింపులతో యువతి ఆత్మహత్య



**ఖమ్మం, అక్టోబర్ 22:** తన కోరిక తీర్చాలని కొంత కాలంగా వెంటపడటమే కాకుండా.. రెచ్చిపోయి బలవంతం చేయబోవడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం పంచాయతీ జగ్యాతండాకు చెందని బోడ సుశీల(28)పై ఆమె ఇంటి ఎదురుగా ఉండే రౌడీ షీటర్ ధరావత్ వినయ్ కొంతకాలంగా కన్నేశాడు. ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో పత్తి తీసేందుకు సుశీల మరో మహిళతో కలిసి సోమవారం నాడు కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధింపులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది. వినయ్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుశీల ఒంటిపై గాయాలు ఉన్నాయని, శవపరీక్షలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని, ఉరేసుకుని మరణించిందని మాత్రమే వైద్యులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు.

# మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

## వాహనరాకపోకలకు సురక్షితం కాదని నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 22:** మూసారాంబాగ్ పాత బ్రిడ్జి ప్రస్థానం ఇక ముగిసింది. ఇక్కడ ఇప్పటికే ఓవైపు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా, పాత బ్రిడ్జి ఇటీవల వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. దీంతో పటిష్టను పరిశీలించిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వాహనాల రాకపోకలకు బ్రిడ్జి సురక్షితం కాదని తేల్చారు. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగానే పాత బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు అధికారులు. అంబర్ పేట నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లేందుకు వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లవలెను. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చిలోపు కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటివరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. మొన్నటి వరదలతో ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని టా÷-గ్గ÷ట్ పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ పనులు పూర్తయితే వరదలు వచ్చిన సమయంలో వాహనదారులకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

**హైదరాబాద్, అక్టోబర్ 22:** నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి,



హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 23 అక్టోబర్ 2025 కరీంనగర్



# బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా?

- బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?
- బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, అక్టోబర్ 22:** పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# గాలి మాటలతో ఎంతకాలం మోసం

- మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో మద్దతు ఇవ్వండి

## కోదండరామ్‌ను కోరిన టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్, అక్టోబర్ 22:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# రవాణాశాఖలో ఏఐ అమలు




- షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
- ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి
- అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్టోబర్ 22: ఢిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

# గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 22:** ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.



# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

## బీసీ రిజర్వేషన్లు..స్థానిక ఎన్నికలపై చర్చ • కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

**హైదరాబాద్, అక్టోబర్ 22:** తెలంగాణ మంత్రి వర్గం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

# మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

## తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఈసీ



**హైదరాబాద్, అక్టోబర్ 22:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఈసీ ధృవీకరించింది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యా భర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.

# రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు



**వేములవాడ, అక్టోబర్ 22:** కార్తీక మాసం కావడంతో వేములవాడ రాజన్నకు భక్తుల తాడికి విపరీతంగా పెరిగింది. అయితే ఉదయం నుంచి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్ చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భాగంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రచార సాధనాలు పెరిగాయని, ముందస్తు సమాచారం ఇచ్చి ఆలయాన్ని మూసివేస్తే బాగుంటుంది కదా అని భక్తుల అభిప్రాయపడ్డారు. ఒక్కసారిగా భక్తులు ఉత్తర ద్వారం వద్ద చేరుకొని ఉన్న కాస్త భక్తులైన దర్శించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడ్డారు. అధికారుల ఆదేశాల మేరకే భక్తులను నిలిపివేశామని భద్రత సిబ్బంది వెల్లడించడంతో గంటల తరబడి భక్తులు అవకాశం కోసం ఎదురు చూశారు. ఇక చేసేదేమీ లేక కొందరు భక్తులు బయట నుండే స్వామి వారికి దండం పెట్టి వెను తిరిగారు. మరోవైపు ఆలయంలో భక్తుల దర్శనాల నిలిపివేతపై స్పష్టమైన ప్రకటన ఇప్పటివరకు అధికారికంగా ఇవ్వకపోగా, గందరగోళాల మధ్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# త్వరలోనే చోక్సీ అప్పగింత

కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-, 201, 409, 420, 477కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకుపైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## సంపాదకీయం



# కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే!

పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి,ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిస్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్ఓ తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. పోలవం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియ జేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా? చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. అలాగే కాలుష్యకారక పరిశ్రమలతో పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలను దూరం పెట్టడమే మంచిది.

# భారత్‌పై సుంకాలు తగ్గించే యోచన

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి

**వాషింగ్టన్,అక్టోబర్ 22:** సుంకాలను తగ్గించేందుకు భారత్ అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుంది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందానికి భారత్-అమెరికాలు చాలా దగ్గరగా ఉన్నాయని, దీంతో భారత దిగుమతులపై అమెరికా సుంకాలు 50శాతం నుండి 15 నుండి 16శాతానికి తగ్గనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంధనం, వ్యవసాయంపై ఆధారపడిన ఈ ఒప్పందంతో, క్రమంగా భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతులు తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపాయి. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఈ అంశంపై బుధవారం జాతీయ మీడియాలో ఒక కథనం ప్రచురితమైంది. అమెరికాతో చర్చల్లో భాగంగా, జన్యుపరంగా మార్పులు చేయని మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచడానికి భారత్ అనుమతించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొంది. ఈ ఒప్పందంలో సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను క్రమానుగతంగా సమీక్షించే యంత్రాంగం కూడా ఉండవచ్చని తెలిపింది. ఈ నెలలో జరగనున్న ఏసియన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ స్పందించాల్సి వుంది. మంగళవారం భారత ప్రధాని మోడీతో మాట్లాడానని, ఎక్కువగా వాణిజ్యంపై దృష్టిసారించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇంధనంపై కూడా చర్చలు జరిపామని ఆయన అన్నారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్, తాను చర్చలు జరిపామని మోడీ కూడా స్పష్టం చేశారు. చర్చలకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

# రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

బంగారం 9వేలు.వెండి 7వేల తగ్గుదల




**హైదరాబాద్, అక్టోబర్ 22:** రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

రోబోలతో పని చేసేలా ప్లానింగ్




**వాషింగ్టన్, అక్టోబర్ 22:** 2033నాటికి అమెజాన్ ఐదులక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేయనుంది. అంతర్గత పత్రాలు, సమీక్షించిన ఇంటర్వ్యూలను ఉదహరిస్తూ జాతీయ మీడియా మంగళవారం ఈ అంశంపై ఒక నివేదికను ప్రచురించింది. 2027 నాటికి యాంత్రీకరణ 1,60,000 అదనపు ఉద్యోగాలను నివారించగలదని సంస్థ విశ్వసిస్తోందని పేర్కొంది. దీంతో అమెజాన్ ఉద్యోగుల నియామకాల వేగాన్ని తగ్గించనుందని నివేదిక తెలిపింది. అమెజాన్ రోబోటిక్స్ బృందం కంపెనీ మెం-త్తం కార్యకలాపాల్లో 75శాతం యాంత్రీకరణను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ చర్య ఇప్పటి నుండి 2027 వరకు సంస్థ 12.6 బిలియన్ డాలర్లు (సుమారు 1105 కోట్లు ) ఆదా చేసేందుకు అనుమతిస్తుంది. వినియోగదారులకు అందించే ఒక్కో వస్తువుపై 30 సెంట్లు ఆదా చేయగలదని పేర్కొంది.

# మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం

ఉగ్రవాదంపై జైషే ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్

పలు జాతీయ మీడియాల్లో కథనాలు



**ఇస్లామాబాద్, అక్టోబర్ 22:** మహిళలను మతపరమైన ఉగ్రవాదంలోకి లాక్కొచ్చేందుకు జిహాదీ గ్రూపులు కొత్త స్కెచ్ వేస్తున్నాయి. దీంతో తమ ఉగ్రమురాను విస్తరించాలన్న కుట్రలతో పనిచేస్తున్నట్లు సమాచారం. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలి సారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఇటీవల నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిఘా వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు తెలిపాయి. ఈ కోర్సుకు 'తౌఫత్ అల్ మునినాత్'గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది. జైషే చీఫ్ మసూద్ అజార్ చె÷-లలెళ్లు సాదియా అజార్, సమైరా అజార్ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. కాగా మసూద్ మరో సోదరి సమైరా భర్త.. పుల్వామా ఉగ్రదాడి కుట్రదారు ఉమర్ ఫరూక్ గతంలో భారత భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ప్రస్తుతం వీరిరువురూ మహిళా బ్రిగేడ్ సభ్యులకు ఆన్‌లైన్ కోర్సులో మతపరమైన, జిహాద్‌కు సంబంధించిన పాఠాలను బోధించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇతర మహిళలను కూడా ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి ఈ బ్రిగేడ్ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలతో పాటు బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను సభ్యులుగా నియమించు కున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8 నుంచి సెషన్లు ప్రారంభం కానున్నాయని.. ఇందులోభాగంగా ప్రతిరోజు 40నిమిషాల పాటు మసూద్ చె÷-లలెళ్లు, కమాండర్ల కుటుంబసభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి కొంత మొత్తంలో విరాళాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఇటీవల నిఘా వర్గాలు హెచ్చరించాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లతో జమ్మూకశ్మీర్, యూపీ వంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో భారత అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం.











## 'కమిషనర్'పై అదనపు కలెక్టర్ ఫైర్

'లైంగిక వేధింపుల' బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన అదనపు కలెక్టర్ రాజాగౌడ్ సానుకూలంగా స్పందించారు. ఆమె గోడును పూర్తిగా విని 'న్యాయం చేస్తా'ని భరోసా ఇచ్చారు. తక్షణమే స్పందించి అప్పటికప్పుడు అదనపు కలెక్టర్ కమీషనర్ రవీందర్ కు ఫోన్ చేసి ఫైరయ్యారు. కొద్దిసేపు క్లాస్ పీకి 2 రోజుల్లో నిజనిర్ధారణ విచారణ జరిపి, వాస్తవ విషయాలను తనకు నివేదించాలని 'లిఖిత పూర్వకంగా..' కూడా ఆదేశాలు జారీ చేశారు.




# ఆమె ఒక ఒంటరి పక్షి!

## 'లైంగిక వేధింపుల'పై రోడ్డెక్కిన నిస్సహాయురాలు

### అంతకుముందే వైరలైన ఆమె ఆవేదన

బుధవారం ఉదయమే కమిషనర్ తనకొచ్చిన 'హిడెన్ టాస్క్' ప్రకారం గేమ్ షురూ చేయడంతో.. బాధితురాలు మరోసారి మీడియా ముందుకొచ్చి 'తన గోడు వెళ్లబోసుకుంది'.! 3 నెలలుగా తనపై ఎవరి ద్వారా ఎలాంటి వేధింపులు జరుగుతున్నాయి.. ఎవరెవరు వాడుకునేందుకు-ఆడుకుంటున్నార'ని సిగ్గు విడిచి మరీ కన్నీటి మధ్య చెప్పుకుంది. ఇది కాస్తా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఆమె పడుతున్న వేదన ప్రపంచం చూసి అవాక్కైంది.! దీంతో కొందరు 'ఔత్సాహికులు' కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో అసలేం జరుగుతోంది.? అని మహిళా కమిషన్కు.. మానవ హక్కుల కమిషన్‌కు పూర్తి వివరాలతో కూడిన విషయాన్ని చేరవేసినట్టు సమాచారం.

### మొదలైన 'షీ-టీం' సభ్యుల ఎంక్వైరీ?





ఏ ఉన్నతాధికారుల నుంచి ఏ ఆదేశాలు వచ్చాయో గా నీ.. 'షీటీం' సభ్యుల పేరిట అప్పుడే విచారణ మొదలెట్టినట్టు వార్తలు వినవస్తున్నాయి. తమదైన శైలీలో అసలేం జరిగిందని ఎంక్వైరీ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదివరకే కొందరు కార్మికులు 'ప్లేటు ఫిరాయించడం'తో వారెందుకు అలా మాట్లాడారు! ఎవరు వారితో అలా మాట్లాడిస్తున్నారు? ఈ మొత్తం ఉదంతం వెనుక 'ఏయే అధికారులు' ఉన్నారు? ఏ ప్రయోజనమాశించి అసలు విషయాన్ని ఎందు కు పక్కదారి పట్టిస్తున్నారని విచారణ మొదలెట్టినట్టు సమాచారం. వీరితో పాటు 'మరో టీం' కూడా పట్టణంలో ఈ ఉదంతంపై ఎంక్వైరీ చేస్తున్నట్టు తెలియవచ్చింది.! వారెవరు? హైదరాబాద్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం విచారణ జరుపుతున్నారా? 'నిప్పు లేనిదే పొగ రాదు' కదా?ని అడ్డాల వద్ద ముచ్చటించుకుంటున్నారు. 'లేడిస్ టీం' లైంగిక వేదింపులపై విచారణ జరిపితే.. 'జెంట్స్ అఫీషియల్ టీం' మున్సిపల్ అధికారుల పనితీరు.. వారి సంపాదన.. వారి 'వ్యవహార శైలిని' గమనించి ఎవరేంటన్నది రెండు రోజులుగా రహస్యంగా వివరాలు సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంతకూ కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏం జరుగుతోంది? ప్రజాప్రతినిధుల పాలన లేక పోవడం.. అధికారుల పర్యవేక్షణలో పరిపాలన గాడి తప్పడంతో.. వారిది ఆడింది ఆటగా పాడింది పాట గా తయారైంది. ఇందులో భాగంగానే ఈ 'లైంగిక వేధిం పుల' ఉదంతాన్ని ఆధారంగా చేసుకుని ఈ 'విచారణ' టీంలు ఏం ఎంక్వైరీ చేశారో.? ఆ రిపోర్ట్ ఏ ఉన్నతాధికా రికి చేరుతుందో.? ఎవరి 'పుత్తె' తెగుతుందో కాలమే నిర్ణయిస్తుంది.

### 200మంది తోటి 'పారిశుధ్య కార్మికుల' ముందు 'నిందితుడి'పై చెప్పు తీసినా స్పందించని 'మున్సిపల్ అధికారులు'

### పైగా ఆమెను కొట్టేందుకు దూసుకువచ్చిన 'సానిటరీ ఇన్‌స్పెక్టర్'

### మందలించని 'మేనేజర్'.. పట్టించుకోని 'కమిషనర్'

- కమిషనర్ బెదిరింపులకు భయపడి 'ప్లేటు ఫిరాయించిన' తోటి కార్మికులు
- నిజానిజాలన్నీ తెలిసినా ఉద్యోగం పోతదేమోని బెదిరిపోయి 'అతను మంచోడే-ఆమెనే' ఇట్లా చేస్తోందని ప్రచారం
- ఇక నాకు 'న్యాయం' జరిగేట్టు లేదని జగిత్యాల కలెక్టర్‌కు ఫిర్యాదు
- మహిళా, మానవ హక్కుల కమిషన్, మున్సిపల్ ఆర్డీఎంఏ, సీడీఎంఏలకూ కంప్లయింట్
- ఒక్కదాన్ని చేసి 'నా జీవితం'తో ఆడుకుంటున్నారని మీడియా ముందు కన్నీరు
- రాష్ట్రవ్యాప్తంగా వైరలైన 'పారిశుద్ధ్య కార్మికురాలి' వేదన వీడియో
- 2 రోజుల్లో వాస్తవాలతో నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశాలు



### ఆత్మహత్యాయత్నం.. స్థానికుల వారింపు

తోటి 'జవాన్' ఆమెను 3 నెలలుగా 'నా దగ్గరకి వస్తవా? లేక నెలనెలా నీ జీతం నుంచి రూ.1000 ఇస్తావా? బజారుకెక్కి ఉద్యోగం ఊడగొట్టించుకుంటావా?' అంటూ లైంగికంగా వేధిస్తున్నాడని మున్సిపల్ భాషలో 'పబ్లిక్ హెల్త్ వర్కర్' మీడియాకు తన గోడును వెళ్లబోసుకుంది. తన బాధనంతా 'నేటి సాక్షి' దినపత్రికకు చెప్పుకోవడంతో వరుస కథనాలు ప్రచురించి ఆమె 'ఒంటరి పోరాటానికి' బాసటగా నిలిచింది. దీంతో.. ఆగ్రహించిన 'జవాన్-సానిటరీ ఇన్‌స్పెక్టర్-మేనేజర్'లు కుమ్మక్కై, తమకెక్కడ వాయింపులుంటాయోనని 'కమిషనర్'ను తప్పుదోవ పట్టించారు. ఈ క్రమంలో కమిషనర్ 'ఎవరి చేతిలోనో-రిమోట్' కంట్రోల'య్యాడు.! వారు ఆడించినట్టు ఆడేస్తూ స్వయంగా 'తన ఛాంబర్'లో పరిష్కారమయ్యే సమస్యను 'బజారు కీడ్చుకున్నాడు'.! అవతలివారెవరో చెప్పినట్టు కాలాయాపన చేసి 'కార్మికులకు బ్రెయిన్ వాష్' చేసి బెదిరించి లొంగదీసుకున్నాడు. అందిరినీ 'ఉద్యోగం' ఊడిపోద్ది జాగ్రత్తని బెదిరించి మైండ్ గేమ్ మొదలెట్టారు. తమ 'ప్లాన్-బీ.. ప్లాన్-సీ'లను అమలు చేయాలని చూశారు. నిజానికి 'ఆమెకు భరోసా ఇచ్చి.. ఉద్యోగ భద్రత' కల్పించి.. అతనిని విచారించి.. మందలించి.. మరోసారి ఈమె జోలికి వెళ్లొద్దని హెచ్చరించి పాబంది' చేస్తే సమస్య 'కమిషనర్ ఛాంబర్' దాటకపోతుండే.! కానీ, ఇప్పుడు 'చెప్పుడు మాటలు' విని కంపు కంపు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'బాధితురాలు' తనకు రక్షణ లేదు.. అందరూ ఒక్కటయ్యారు.. ఒంటరి పక్షిని చేశారు.. తన భర్త అనుమానిస్తున్నాడు.. పిల్లలు మాటలు బంద్ చేశారు.. వాడకట్టు వాళ్లూ చిన్నచూపు చూస్తున్నారని కుమిలిపోతూ.. తనకు చావే పరిష్కారమని భావించి బుధవారం జగిత్యాల 'కలెక్టరేట్ ముందే ఆత్మహత్య యత్నానికి పూనుకుంది. అక్కడున్న కొందరు వారించి 'కలెక్టర్ సార్'ను ఆశ్రయించమని సూచించారు.!

'గోటితో పోయేదానికి.. గొడ్డలితో నరికే దాకా తెచ్చుకున్నారు.. 'కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్.! తాను చాలా తెలివైన ఆఫీసర్'నని ముద్ర వేయించుకున్న ఆయన 'తన విజ్ఞత'ను జేబులో పెట్టేసుకుని.. ఎవరో 'గుర్తు తెలియని సలహాదారులు' కుంజీ ఇచ్చిన బొమ్మలాగా ఆటాడించడంతో 'ఫెయిల్యూర్ గేమ్' ఆడి కోరుట్ల పట్టణంలో విమర్శలపాలయ్యాడని చర్చించుకుంటున్నారు.! 'పారిశుధ్య కార్మికురాలి'పై తోటి 'జవాన్' తనను 'లైంగికంగా వేధిస్తున్నారని' హాజరు సమయంలో 'చెప్పుతో కొడతా'ని నిలదీసిన ఉదంతాన్ని 'శానిటరీ ఇన్‌స్పెక్టర్' లైట్ తీసుకోవడం మొదటి తప్పు.! మేనేజర్ సార్'కి చెబితే 'నవ్వి' ఊరుకోవడం రెండో తప్పు.! ఇక లాభం లేదనుకుని ఏకంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ సార్'తో విన్నవించుకుంటే.. చర్యలు తీసుకోవడం మాని 'కాలాయాపన' చేయడం మూడో తప్పు.! ఇది కాస్తా 'చినికి చినికి గాలివానగా' మారింది.! ఈ ఉదంతం మొత్తం మున్సిపల్ 'పురుష ప్రపంచమంతా' ఏకమై 'ఒకే ఒక్క ఆడ కార్మికురాలి'పై కక్ష గట్టి ముప్పేట దాడికి దిగారు.! అయినా.. ఆమె మొక్కవోని దీక్షతో తనకు న్యాయం చేయమని 'ఒంటరి పోరాటానికి' దిగింది.! మహిళా కమిషన్‌కు.. మానవ హక్కుల కమిషన్‌కు.. సీడీఎంఏకు.. ఆర్డీఎంఏకు.. కలెక్టర్‌కు తన మొర ఆలకించమని విన్నవించుకోవడంతో.. కోరుట్ల మున్సిపల్ కార్యాలయం 'కంపు కంపైంది.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



## కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు బుధవారం బోధన

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన

**నేటి సాక్షి కరీంనగర్:** విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.



### విద్యార్థులతో కలిసి భోజనం

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.







## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం నుంచి వచ్చే నెల 20 వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవాన్ని ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.



## చర్లపల్లి-దనపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు



**నేటి సాక్షి, హైదరాబాద్:** పండగల సందర్భంలో చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి- దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్-చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి-దనపూర్ (07049), 27న దనపూర్-చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, కట్ని, మైహర్, సత్నా, ప్రయాగ్‌రాజ్ చౌకి, పండిట్. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సర్, అరా స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ బుధవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. వీరికి ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామి, అమ్మవార్ల వస్త్రాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

- నేటి సాక్షి, వేములవాడ

## సైకిల్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

- 25న 20 కి.మీ. ర్యాలీ నిర్వహణ
- కరీంనగర్‌సీపీ గౌష్‌ఆలం వెల్లడి

**నేటి సాక్షి కరీంనగర్:** అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం 20 కిలో మీటర్ల సైకిల్ ర్యాలీ పోస్టర్, రూట్ మ్యాప్‌ను కరీంనగర్‌సీపీ గౌష్ ఆలం బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. శనివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి ఈ సైకిల్ ర్యాలీ ప్రారంభమవుతుందని సీపీ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ నుంచి మొదలై బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూటర్న్ తీసుకుంటుందన్నారు. అక్కడి నుంచి కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాకా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీపీ తెలిపారు. ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీల్లో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని గౌష్ ఆలం కోరారు.



## మంచినీటి సరఫరాకు అంతరాయం

**హైదరాబాద్, అక్టోబర్ 22:** మంచి నీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతులు, లీకేజీ, సింగూరు ప్రాజెక్టుకు సంబంధించిన పైప్‌లైన్‌లో సమస్యలు వంటి వివిధ కారణాలతో హైదరాబాద్ పరిధిలో పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతూనే ఉంది. తాజాగా కోదండాపూర్ నుంచి గొడకొండ్ల వరకు ఉన్న హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (కేడీడబ్ల్యూఎస్పీ) ఫేజ్- 1 సంబందించిన పైప్ లైన్ కు అత్యవసర మరమ్మత్తు పనులను చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ 1కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో కొన్ని ప్రాంతాల వారు ముఖ్యంగా సైదాబాద్, సంతోష్ నగర్, బొగ్గుల కుంట, నల్ల కుంట వంటి అనేక ప్రాంతాలు నీటి కొరతను ఎదుర్కొనున్నాయి.



## ఎంఐఎం కరీంనగర్ నేతల సమావేశం

### బిహార్ ఎన్నికల ప్రచారంపై నగర అధ్యక్షుడి సమీక్ష

**నేటి సాక్షి, కరీంనగర్:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం నేతలు ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు బుధవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు బీహార్‌లోని కిషన్ గంజ్ జిల్లాలోని ఆమూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎంఐఎం బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తరపున ప్రచారం చేసేందుకు ఈ నెల 25న కరీంనగర్ ఎంఐఎం పార్టీ మాజీ కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులతో, నగర డివిజన్ కమిటీ అధ్యక్షులతో కలిసి టీంగా తరలి వెళుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ ఆతిన కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ షర్ఫుద్దీన్, నాయకులు అజర్ దబీర్, వాజిద్, జమ్మూ, సాజిద్, అంజద్, అన్నేమల్ల సురేశ్, సలీం, సమీ తదితరులు పాల్గొన్నారు.

# ఇషాన్ కిషన్‌కు భారీ డిమాండ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్న వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్?కు భారీ డిమాండ్ ఏర్పడింది. ఐపీఎల్ 2026 కోసం మూడు జట్లు ఆయనను కొనుగోలు చేయాలని చూస్తున్నాయని సమాచారం. ఈ మూడు జట్లు ఇషాన్ కిషన్‌ను తమ జట్టులో చేర్చుకోవడానికి ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ట్రేడ్ ద్వారా లేదా పూర్తి డబ్బుతో కొనుగోలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2024 వరకు ముంబై ఇండియన్స్?లో భాగంగా ఉన్నారని, అయితే ఆ తర్వాత ముంబై ఆయనను కొనసాగించలేదని, ఐపీఎల్ 2025 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 11.25 కోట్ల రూపాయల భారీ మొత్తానికి ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేసిందని తెలిసిందే. ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేయడానికి ముంబై ఇండియన్స్ ఆసక్తి చూపింది. వీరితో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ కూడా ఇషాన్ కిషన్‌ను తమ జట్టులో చూడాలని కోరుకుంటున్నాయి. ఇప్పుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇషాన్ కిషన్‌ను విడుదల చేస్తుందా లేదా అనేది చూడాలి. సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యా మారన్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అనేది ఆసక్తికరంగా మారింది. ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2025లో మంచి ప్రదర్శన చేశాడు. పెద్ద విషయం ఏమిటంటే, ఆయన సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున తన మొదటి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. అయితే ఆ తర్వాత ఆయన మొత్తం సీజన్‌లో మరో హాఫ్ సెంచరీ మాత్రమే చేయగలిగాడు. ఆయన 14 మ్యాచ్‌లలో 35.40 సగటుతో 354 పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 150 కంటే ఎక్కువగా ఉంది. ఇషాన్ గణాంకాలు బాగున్నాయి. ముఖ్య విషయం ఏమిటంటే, ఆయన వికెట్ కీపర్ కూడా, భారతదేశంలోని టాప్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. ఇషాన్ కిషన్ ఐపీఎల్ కెరీర్ అద్భుతంగా ఉంది. ఈ ఆటగాడు 119 మ్యాచ్‌లలో 29.11 సగటుతో 2998 పరుగులు చేశాడు. ఆయన ఇప్పటివరకు 17 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. మంచి విషయం ఏమిటంటే, ఇషాన్ కిషన్ ఐపీఎల్‌లో నిలకడగా మంచి ప్రదర్శన చేస్తూ వస్తున్నాడు. 2019 నుండి ఈ ఆటగాడు ఐదు సీజన్‌లలో 300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.

# నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా కీలక పోరు

**అమీతుమీ తేల్చుకోనున్న భారత మహిళల జట్టు**

**ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకి దిగే ఛాన్స్**

**రేణుక సింగ్ పై వేటు వేసే అవకాశం!!**



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గురువారం న్యూజిలాండ్‌తో జరిగే లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. వరుసగా మూడు పరాజయాలతో చతికిలపడిన భారత మహిళల జట్టు.. న్యూజిలాండ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటుంది. ఈ మ్యాచ్ గెలిస్తేనే హర్మన్‌సేన సెమీస్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. ఓడితే సెమీస్ సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారుతాయి. ఇప్పటికే టాప్-3లో నిలిచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ సెమీస్ బెర్త్‌లు ఖరారు చేసుకోగా.. నాలుగో స్థానం కోసం భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం ముంగిట బొక్కాబోర్లా పడింది. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌ను ఒత్తిడి తట్టుకోలేక చేజేతులా చేజార్చుకుంది. చావో రేవో మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. టీమ్ కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు చేసే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఎక్స్‌ట్రా బౌలర్‌ను తీసుకున్న టీమిండియా.. బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌పై వేటు వేసింది. ఆమె స్థానంలో రేణుకా సింగ్‌ను తీసుకుంది. ఆరంభంలో భారత బౌలర్లు విఫలమైనా.. చివర్లో చెలరేగి ఇంగ్లండ్‌ను కట్టడి చేశారు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా ఇదే కాంబినేషన్‌ను కొనసాగిస్తుందా? లేక ఎక్స్‌ట్రా బ్యాటర్‌గా జెమీమాను ఆడిస్తుందా? అనేది చూడాలి. జెమీమాను ఆడించే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్ జరిగే నవీ ముంబై పిచ్.. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనుంది. డ్యూ ప్రభావం చూపనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్ స్మృతి మంధాన సూపర్ ఫామ్‌లో ఉండగా.. ప్రతికా రావల్ మెరుపులు మెరిపించాల్సి ఉంది. హర్లీన్ డియోల్ కూడా చెలరేగితే భారత్‌కు తిరుగుండదు. హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా ఫామ్‌లోకి వచ్చింది. రిచా ఘోష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ కూడా మెరుగ్గానే రాణిస్తున్నారు. ఛేజింగ్‌లో సెటిల్ అయిన బ్యాటర్ మ్యాచ్ ముగిసే వరకు క్రీజులో ఉండాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై టీమిండియా వర్క్ చేయాల్సి ఉంది. బౌలర్లుగా క్రాంతి గౌడ్, శ్రీచరణి, దీప్తి శర్మ, స్నేహ్ రాణా పర్వాలేదనిపిస్తున్నారు. సమష్టి ప్రదర్శన కనబరిస్తేనే టీమిండియాకు విజయం దక్కనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుండగా.. జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.

**భారత తుది జట్టు(అంచనా):**

స్మృతి మంధాన, ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా, దీప్తి శర్మ, రేణుక సింగ్/జెమీమా రోడ్రిగ్స్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి.

# నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం



భారతదేశ స్టార్ ఒలింపిక్ అథ్లెట్ నీరజ్ చోప్రాకు బుధవారం భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ పదవి లభించింది. క్రీడల్లో ఆయన సాధించిన గొప్ప విజయాలు, యువతను ప్రేరేపించినందుకు నీరజ్‌కు ఈ గౌరవం దక్కింది. ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక దళాల అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది సమక్షంలో ఆయనకు ఈ పదవిని అందజేశారు. నీరజ్ చోప్రా నాయిబ్ సుబేదార్ హోదాలో 2016లో భారత సైన్యంలో చేరారు. 2021లో ఆయనకు పదోన్నతి లభించి సుబేదార్ పదవిని పొందారు. ది గెజెట్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఈ నియామకం ఏప్రిల్ 16 నుండి అమలులోకి వచ్చింది. 2016లో ఆయన భారత సైన్యంలో చేరారు. అథ్లెటిక్స్‌లో నిరంతర మంచి ప్రదర్శన కారణంగా 2018లో అర్జున అవార్డుతో సత్కారం పొందారు.. ఆ తర్వాత మూడేళ్లకు ఆయన టోక్యో ఒలింపిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ ఒక్క విజయంతో ఆయన భారతదేశంలోని లక్షలాది మంది యువతకు స్ఫూర్తినిచ్చారు. 2021లో ఆయనకు ఖేల్ రత్న అవార్డు లభించింది. నీరజ్ చోప్రా భారత అథ్లెటిక్స్‌కు చేసిన కృషి అసమానమైనది. 2022లో ఆయనకు పరమ విశిష్ట సేవా పతకం లభించింది, ఇది భారత సైన్యం ద్వారా అందించబడే అత్యున్నత గౌరవం. ఈ అన్ని విజయాల మధ్య నీరజ్ చోప్రా కారణంగా భారతదేశంలో అథ్లెటిక్స్ మరియు జావెలిన్ త్రో ఒక కొత్త క్రీడా తరంగాన్ని సృష్టించాయి. ఆయన విజయం అనేక మంది యువతకు ఈ క్రీడను ఎంచుకోవడానికి ప్రేరణగా నిలిచింది. జావెలిన్ త్రోలో నిరంతరం లభిస్తున్న విజయాల ఆధారంగా ఆయనకు 2022లో సుబేదార్ మేజర్ పదవికి పదోన్నతి లభించింది. అదే సంవత్సరంలో ఆయనకు భారతదేశ నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీ అవార్డుతో సత్కరించబడ్డారు. నీరజ్ చోప్రా చివరిసారిగా ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడ్డారు, అక్కడ ఆయన ఎనిమిదవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆయన ప్రదర్శన ఎప్పుడూ దేశానికి గర్వకారణంగా నిలుస్తుంది.

# రెండో వన్డేకు సిద్ధమైన భారత్

**అడిలైడ్ వేదికగా ఆసీస్‌తో రెండో వన్డే**

**టీమ్ఇండియాజట్టులో కీలక మార్పులు?**

**వాషింగ్టన్ సుందర్‌పై వేటుపడే అవకాశం**

**కుల్దీప్‌ను జట్టులోకి తీసుకునే అవకాశాలు**



ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డేలో ఓటమి పాలైన భారత్ కీలకమైన రెండో వన్డేకు సిద్ధమైంది. నేడు అడిలైడ్ వేదికగా ఇరుజట్లు మధ్య రెండో వన్డే జరగనుంది. తొలి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో విఫలమైన భారత్ ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా నెట్స్?లో చెమటోడుస్తుంది. సిరీస్‌లో నిలవాంటే భారత్?కు ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ నేపథ్యంలో మ్యాచ్?పై మరింత ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచ్?కు ఆతిథ్యం ఇస్తున్న ఓవల్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం కావడంతో భారీ స్కోర్లు నమోదు అయ్యే ఛాన్స్ ఉంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే చేసే అవకాశం ఉంది. మ్యాచ్ సాగే కొద్దీ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా మారనుంది. తొలి వన్డేకు అంతరాయం కలిగించిన వర్షం రెండో వన్డేలోనూ ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి. అడిలైడ్‌లో ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో మ్యాచ్‌పై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. మ్యాచ్ రోజు వర్షం ముప్పు తక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ చెబుతోంది. ఒత్తిడిలో బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా తుది జట్టులో పలు మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫామ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడనుంది. అయితే నితీశ్ కుమార్ రెడ్డిని తప్పించి కుల్దీప్‌ను జట్టులోకి తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. కానీ, నితీశ్ బ్యాటింగ్?లో ప్రభావం చూపే ఛాన్స్ ఉండడం అతడికి కలిసొచ్చే అంశం. ఇక తొలి వన్డేలో విఫలమైన హర్షిత్ రాణా స్థానంలో ప్రసిద్ధ్‌కృష్ణకు జట్టులో స్థానం కల్పించవచ్చు. టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తొలి మ్యాచ్?లో తీవ్రంగా నిరాశపర్చారు. రోహిత్ 8 పరుగులు బాదితే, విరాట్ అసలు పరుగుల ఖాతానే తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ మ్యాచ్‌లోనైనా సీనియర్లు రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా శుభ్?మన్ గిల్ కూడా రాణించాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ గాడిన పడాల్సి ఉండగా కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ ఫామ్ కొనసాగించాలి. పేసర్లు మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. వర్షం అంతరాయం కలిగించిన తొలి వన్డేలో ఆసీస్ విజయం సాధించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. దాంతో అడిలైడ్ వన్డే టీమిండియాకు చావో రేవోగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరీస్‌లో నిలవనుంది. లేదంటే సిరీస్ ఆసీస్ కైవసం కానుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగింది. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. బ్యాటింగ్ డెప్త్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. 8 మంది బ్యాటర్లు ఎందుకు? అంటూ మాజీ క్రికెటర్లు మండిపడ్డారు. బ్యాటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తే బౌలింగ్ బలహీనంగా మారుతుందని విమర్శించారు. ఈ క్రమంలోనే అడిలైడ్ వన్డేలో టీమిండియా కుల్దీప్ యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. అంతేకాకుండా అడిలైడ్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. బంతి పాతబడిన తర్వాత స్పిన్నర్లకు అనుకూలిస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం కూడా ఉంది. తొలి వన్డేలో విఫలమైన హర్షిత్ రాణాపై వేటు వేసి కుల్దీప్ యాదవ్‌ను ఆడించవచ్చు. తద్వారా బ్యాటింగ్ డెప్త్‌తో పాటు బౌలింగ్ విభాగం కూడా పటిష్టం కానుంది. ఎక్స్‌ట్రా పేసర్‌గా నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతలు పంచుకోనున్నాడు. ముగ్గురు పేసర్లతో ఆడాలని నిర్ణయిస్తే మాత్రం వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడుతుంది. గంభీర్ ఏ నిర్ణయం తీసుకుంటాడో చూడాలి. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టులో పెద్దగా మార్పులు జరిగే ఛాన్స్ లేదు. తొలి వన్డేలో అక్షర్ పటేల్ అటు బ్యాటర్‌గా ఇటు బౌలర్‌గా సత్తా చాటాడు. కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగితే 9వ స్థానంలో ఆడుతాడు. స్పెషలిస్ట్ పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ ఆడనున్నారు. తొలి వన్డేలో పర్వాలేదనిపించిన బౌలర్లు రెండో వన్డేలో సత్తా చాటాల్సిన అవసరం ఉంది. యశస్వి జైస్వాల్, ప్రసిధ్ కృష్ణతో పాటు ధ్రువ్ జురెల్‌కు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.

మరోవైపు, ప్రత్యర్థి ఆస్ట్రేలియా తుది జట్టులోనూ మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలి వన్డేకు దూరమైన స్పిన్నర్ ఆడమ్ జంపా, అలెక్స్ కేరీ తిరిగి జట్టుతో కలిశారు. వీరిద్దరూ తుది జట్టులో ఆడడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో మాథ్యూ షార్ట్, మిచెల్ ఓవెన్ బెంచ్‌కు పరిమితం కానున్నారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ అదిరే ఫామ్‌లో ఉండడం ఆ జట్టుకు అతిపెద్ద బలం. ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వస్తే ఆసీస్‌కు తిరుగుండదు. అటు జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎలిస్‌తో కూడిన బౌలింగ్ విభాగం మరోసారి భారత్ బ్యాటర్లకు సవాల్ విసరనుంది. మ్యాచ్ ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. అయితే ఈ అడిలైడ్ వన్డేకు కూడా భారీ అడ్డంకి ఏర్పడనుంది. ఈ మ్యాచ్‌కు కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అడిలైడ్‌లో వర్షాలు పడుతున్నాయి. మంగళవారం భారీ వర్షం కురిసింది. బుధవారం కూడా వరుణుడు ప్రభావం చూపించే అవకాశం ఉంది. మ్యాచ్ రోజుకు వర్షం ముప్పు తక్కువగానే ఉన్నప్పటికీ.. ఈ లోపు తడిగా ఉన్న మైదానాన్ని ఆరబెట్టడం కష్టంగా మారనుంది. ముఖ్యంగా పిచ్‌పై తడి లేకుండా చేసేందుకు మైదాన సిబ్బంది తీవ్రంగా కష్టపడుతున్నారు. ఇందుకోసం యూవీ లైట్లను ఉపయోగిస్తున్నారు. అవి ఎక్కువ వేడిని ప్రసరింపజేసి పిచ్ త్వరగా ఆరేందుకు తోడ్పడనున్నాయి. వర్షం లేని సమయంలో ఈ లైట్లను వాడి పిచ్‌ను ఆరబెడుతున్నారు. పెర్త్ వన్డే తరహాలో భారీ వర్షం రాకున్నా.. స్వల్ప చిరజల్లులతో ఆటకు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. రోజంతా మైదానాన్ని మబ్బులు కమ్మేసే అవకాశాలు ఉన్నాయి. అడిలైడ్ పిచ్ ఆస్ట్రేలియాలోనే బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్. పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉంటుంది. బౌన్స్ లభిస్తోంది. బ్యాటర్లకు స్వర్గధామంగా ఉంటుంది. ఆస్ట్రేలియాలోనే స్పిన్నర్లకు అనుకూలంగా ఉండే వికెట్ కూడా ఇదే. బంతి పాతబడిన తర్వాత స్పిన్నర్లకు పట్టు చిక్కుతుంది. భారత్ తమ అత్యుత్తమ స్పిన్నర్లతో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.

**వన్డే సిరీస్ జట్లు:**

టీమ్ఇండియా: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్.

ఆస్ట్రేలియా: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.







# ఆర్‌టీ76తో వస్తున్న మాస్‌మహారాజ్ రవితేజ

అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు. ఇప్పటికే భాను భోగవరపు దర్శకత్వంలో నటిస్తోన్న మాస్ జాతర సినిమా అక్టోబర్ 31న విడుదలకు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ కూడా కొనసాగుతున్నాయి. కాగా ఈ సినిమా రిలీజ్ కాకముందే రవితేజ కొత్త సినిమా వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఆర్‌టీ76. ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ అప్‌డేట్ షేర్ చేసి మూవీ లవర్స్, అభిమానుల్లో జోష్ నింపుతోంది ఆషికా రంగనాథ్. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ స్పెయిన్‌లో కొనసాగుతోంది. స్పెయి-న్‌లో సాంగ్ షూట్ పూర్తయిన సంబంధించిన విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ షూట్‌తో స్పెయిన్ షెడ్యూల్ కూడా పూర్తయినట్టు తెలిపింది. రవితేజ్ అండ్ టీం త్వరలోనే ఇండియాకు తిరిగిరానుంది. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ ప్రాజెక్టు 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇండియాకు తిరిగిరాగానే మాస్ జాతర ప్రమోషన్స్‌తో బిజీ కానున్నాడు రవితేజ. ఈ చిత్రలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా సందడి చేయబోతున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్ నీ చిత్రంలో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.



# స్పీడ్ పెంచిన శ్రీనిధి శెట్టి

టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ ఫిక్స్ అయ్యింది. విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని చిత్ర నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. అయితే ఈ సినిమాలో కథానాయిక విషయంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా అంటూ పలువురి పేర్లు తెర మీదకు వచ్చినా చివరకు కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫైనల్ చేశారు. తాజాగా మంగళవారం శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ ఏడాది హిట్3 చిత్రంతో మంచి విజయం రుచి చూసిన శ్రీనిధి దీపావళికి తెలుసు కదా అనే సెన్సిబుల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇది ఇలా ఉండగానే విక్టరీ వెంకటేశ్, త్రివిక్రమ్ వంటి అగ్ర స్థాయి టీమ్‌తో పని చేసే ఛాన్స్ దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇప్పుడు ఈ చిత్రమే కాకుండా తమిళంతో అజిత్‌తో ఒకటి తెలుగులో మరో రెండు సినిమాలు సైతం అమ్మడి చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. ఇప్పటికే వెంకటేశ్ సూపర్ హిట్ చిత్రాలు 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచన చేశారు. దీంతో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా తమన్ కాకుండా యానిమల్ ఫేం హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండడం విశేషం. కాగా ఈ మూవీ 2026 వేసవిలో ప్రేక్షకుల ఎదుటకు వచ్చే అవకాశం ఉంది.

# కలెక్షన్లు రాబడుతున్న డ్యూడ్



కొన్ని కాంబినేషన్ల కోసం చాలా సందర్భాల్లో ముమ్మరంగా ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ, అనుకున్నప్పుడు వర్కవుట్ కావు. కానీ, అనుకోని సందర్భాల్లో స్క్రీన్ మీద తళుక్కుమంటాయి. అలాంటి కాంబో డ్యూడ్ మూవీకి కుదిరిందని అంటున్నారు ప్రదీప్ రంగనాథన్. ఆయన హీరోగా నటించిన సినిమా 'డ్యూడ్'. మమిత బైజు హీరోయిన్‌గా నటించారు. "డ్యూడ్‌లో నేను చేసిన కేరక్టర్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. అసలు ఇలాంటి రోల్ కెరీర్లో ఇంత ఎర్లీ స్టేజ్‌లో చేస్తానని నేను ఊహించనేలేదు. అందుకే ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. డైలాగులు కూడా రాత్రుళ్లు ఇంటికి తీసుకెళ్లి బట్టీపట్టేదాన్ని. నిద్రపోకుండా ప్రాక్టీస్ చేసేదాన్ని. లైన్స్ గుర్తుంటే కెమెరా ముందు ఎంతైనా ఎమోషన్స్ పండించడానికి వెసులుబాటు ఉంటుంది. ఆ విషయం డ్యూడ్‌తో నాకు బాగా తెలిసొచ్చింది. ఫ్యూచర్‌లోనూ ఇలాంటి కేరక్టర్లు వచ్చినప్పుడు ఈ ప్రాక్టీస్ ఉపయోగపడుతుంది" అని అన్నారు మమిత. అసలు మమితతో తనకున్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు ప్రదీప్ రంగనాథన్. "మమిత సినిమాల్లోకి రాకముందు ఓ షార్ట్ ఫిల్మ్ లో నటించారు. ఆమె అప్పడాన్ని విరగ్గొట్టి తినే సీన్ నాకు చాలా బాగా నచ్చింది. నేను సినిమా చేసేటప్పుడు మమితను తీసుకోవాలనుకున్నా. కానీ ఆ సమయంలో వనంగాన్‌కి డేట్స్ ఇచ్చారు మమిత. (సూర్య చేయాల్సిన సినిమా వనంగాన్.. స్టార్ట్ కాకముందే ఆగిపోయింది. సూర్య ప్లేస్‌లో మరో హీరో చేశారు. సూర్యని అనుకున్నప్పుడు మమితను అనుకున్నారు. ఆ తర్వాత ఈక్వేషన్స్ మారిపోయాయి). అరే.. మంచి పెర్ఫార్మర్‌ని మిస్ అయ్యామే అనుకున్నా. కానీ డ్యూడ్ చేసే సమయంలో మమిత బైజును హీరోయిన్‌గా అనుకుంటున్నట్టు డైరక్టర్ చెప్పారు. వినగానే నాకు అప్పటిదాకా జరిగిందంతా కళ్ల ముందు తిరిగింది" అని అన్నారు ప్రదీప్ రంగనాథన్. ఈ దీపావళికి విడుదలైన డ్యూడ్ మూవీ సూపర్ హిట్ టాక్‌తో దూసుకుపోతుంది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తుంది. మరోవైపు భారీగా కలెక్షన్స్ కొల్లగొడుతుంది. ఈ చిత్రంలో మమితా, ప్రదీప్ జంటగా నటించిన సంగతి తెలిసిందే.



# రామ్‌చరణ్‌తో జోడిగా కృతి సనన్!

## ఛాన్స్ ఇచ్చిన సుకుమార్

ఇతర భాషల నుంచి చాలా మంది ముద్దుగుమ్మలు మన దగ్గరకు వచ్చి స్టార్స్ గా మారుతున్నారు. తెలుగు అమ్మాయిలకు మంచి అవకాశాలు వస్తున్నా కూడా ఇతర భాషల హీరోయిన్స్ మన దగ్గర స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. కన్నడ నుంచి వచ్చిన రష్మిక మందన్న తెలుగు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అలాగే హిందీ నుంచి వచ్చిన మృణాల్ మన దగ్గర టాప్ హీరోయిన్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది పేర్లు లిస్ట్ లో ఉంటాయి. అయితే ఇతర భాషల నుంచి వచ్చిన అందరు హీరోయిన్స్ సక్సెస్ అవ్వరూ.. కొంతమంది మాత్రం బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ అందుకుంటూ ఉంటారు. దాంతో తిరిగి తమ ఇండస్ట్రీకి చెక్కేస్తుంటారు. అలానే ఓ అమ్మడు తెలుగులో రెండు సినిమాలు చేసింది. రెండు పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో డిజాస్టర్ అందుకుంది.. బాలీవుడ్ లోనూ పెద్దగా హిట్స్ లేవు. ఆయినా కూడా ఇప్పుడు ఓ బడా హీరో పిలిచి మరి ఛాన్స్ ఇచ్చాడు ఆ అమ్మడికి.. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ పొడుగుకాళ్ల సుందరి కృతి సనన్. బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు హిందీలో సెటిల్ అయిన భామ.. ముందుగా తెలుగులోనే నటించింది. మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన 1 నేనొక్కడినే చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్యతో కలిసి దోచేయ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడే వరుస సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ అనే సినిమా చేసింది. రామాయణం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా డబుల్ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి సుకుమార్ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. గతంలో సుకుమార్ తెరకెక్కించిన వన్ నేనొక్కడినే సినిమాలో కృతి హీరోయిన్ గా చేసింది. ఇప్పుడు మరోసారి ఆమెకు సుక్కు ఛాన్స్ ఇచ్చాడని తెలుస్తుంది.

# బాలీవుడ్‌లో బిజీగా మారిన శ్రీలీల

పైకి ఖాళీగా ఉన్నట్లే కనిపిస్తుంది కానీ నిజానికి చాలా బిజీగా ఉన్నారు శ్రీలీల. అస్సలు ఖాళీ లేకుండా ఉన్నారీ భామ. ఓవైపు టాలీవుడ్.. మరోవైపు బాలీవుడ్.. ఇంకోవైపు కోలీవుడ్.. అన్ని ఉడ్లలో మోస్ట్ వాంటెడ్ అయిపోతున్నారు శ్రీలీల. ముఖ్యంగా ముంబై నుంచి అమ్మడికి అదిరిపోయే అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ కార్తిక్ ఆర్యన్ హీరోగా శ్రీలీల హిందీలో డెబ్యూ చేస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుంది. 2026 ఫస్టాఫ్‌లో విడుదల కానుంది ఈ చిత్రం. ఇది సెట్స్‌పై ఉండగానే.. మరో రెండు మూడు ఆఫర్స్ శ్రీలీల ఖాతాలో చేరిపోయేలా ఉన్నాయి. మరోవైపు రణ్‌వీర్ సింగ్‌తో అట్లీ దర్శకత్వంలో ఓ యాడ్ చేసారు శ్రీలీల. దీన్ని ఏకంగా ఓ సినిమా రేంజ్‌లో తెరకెక్కించారు అట్లీ. తెలుగులోనూ ఫుల్ బిజీగా ఉన్నారు శ్రీలీల. ఇప్పటికే పవన్‌తో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ పూర్తి కాగా.. మాస్ జాతర అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ రెండింటి తర్వాత శ్రీలీల తెలుగులో గ్యాప్ తీసుకుంటున్నారు. మరోవైపు తమిళంలో పొంగల్‌కు పరాశక్తితో రాబోతున్నారు. మూడు ఇండస్ట్రీలను కవర్ చేస్తూ సూపర్ బిజీ అయి-ఎపోయారు ఈ బ్యూటీ. వరస సినిమాలైతే చేస్తున్నారు కానీ విజయాల విషయంలో మాత్రం కాస్త వెనకబడ్డారు శ్రీలీల. చివరగా గుంటూరు కారం పర్లేదనిపిస్తే.. భగవంత్ కేసరి హిట్ లిస్టులో చేరింది. ఆ తర్వాత పుష్ప 2లో కిస్ కిస్ కిసిక్ పాటతో దేశాన్ని ఊపేసారు ఈ బ్యూటీ. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేస్తున్నారు. మరి ఇందులో ఆమె కోరుకున్న విజయం ఏ ఇండస్ట్రీ నుంచి వస్తుందో చూడాలి.





Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
23 అక్టోబర్ 2025


# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి..
- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం..
- రైతులకు అందుబాటులో కేంద్రాల ఏర్పాటు..
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. చందుర్తి మండలం సనుగులలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు .రైతులకు వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

### రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ...

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం



- ప్రజలకు పోలీసుల సేవలు ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత.
- పోలీస్ చట్టాల పైన అవగాహన,
- పేట సీఐ శివ శంకర్

**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 23:** పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు పై విద్యార్థులకు అవగాహన పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా ఈరోజు నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి శివ శంకర్ గారు మాట్లాడుతూ...అమరవీ-రుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, FIR జిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై విద్యార్థిని, పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగహన కల్పించడం జరిగింది అని తెలిపారు. పైవిషయాలకు సంబంధించి అర్మోరర్లు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది, డయల్ 100 పోలీసులు, పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్ తదితరులు విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, మద్దయ్య, గాయత్రి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు అందుబాటులో ఉండాలి

- అప్రమత్తంగా ఉండి నగర ప్రజలకు అందుబాటులో ఉండాలి.
- వర్షాల నేపథ్యంలో అధికారులతో సమీక్ష సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే ఎలాంటి విపత్కర పరిస్థితులలో అయినా నగర ప్రజలకు ఎలాంటి ఆసౌకర్యం లేకుండా చూడాలని అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్ నందు సంబంధిత అధికారులలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..

గత అనుభావుల్ని పరిగణలోకి తీసుకోవాలి.

తిరుపతి నగర పరిధిలో గతంలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో మళ్ళీ అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలని .. సంబంధిత ప్రాంతాల్లో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకున్నారో అధికారాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### అన్ని శాఖలు సమన్వయం చేసుకుని పనిచేయాలి.

వర్షాలు వచ్చినప్పుడు రోడ్లు పై గుంతలు ఏర్పడటం, నీటి ప్రవాహం పెరుగుతున్న సమయంలో నీరు నిల్వ ఉడకుండా చూడాలి. ముఖ్యంగా డ్రైనేజీ విభాగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాల వల్ల మొదట అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంటుంది పారిశుధ్య విభాగం అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య విభాగం అంటూ రోగాలు ప్రబలకుండా పారిశుధ్య విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రజలు గుమికూడే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం సాయంత్రం సమయంలో దోమల మందును విస్తృతంగా పిచికారి చేయాలని సూచించారు. వర్షాలు నిలిచిన తర్వాత పారిశుధ్య, వైద్య విభాగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఎందుకంటే వర్షాలు నిలిచిన తర్వాత వ్యర్థాలు బహిరంగం కావడం, డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి చోట్ల అప్రమత్తంగా ఉండి ప్రత్యేక చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకోవాలని చెప్పారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో కమిషనర్ గారి ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని పని చేయాలని తెలిపారు. అవసరం అయినప్పుడు ప్రభుత్వ విభాగాలతో కూడా సమన్వయం చేసుకోవాలని, ప్రభుత్వం ఉద్యోగులకు అన్ని రకాల సెలవులు రద్దు చేసింది కనుక నగరపాలక సంస్థకు చెందిన అధికారులు సిబ్బంది కార్యాలయానికి నిత్యం అందుబాటులో ఉండాలని నగర ప్రజలు ఎప్పుడు ఏ సాయం అడిగినా, మన దృష్టికి వచ్చినా సిబ్బంది అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో యస్.ఈ.శ్యామ్ సుందర్, ఆరోగ్య అధికారి డాక్టర్ అవినాష్ , రెవిన్యూ అధికారి సేతుమాదవ్,డి.ఈ.లు పాల్గొన్నారు.

# వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలి

- పరిష్కరించుకుంటే పాలకమండలి సమావేశాన్ని ముట్టడి చేస్తాం
- టిటిడి ఎడి బిల్డింగ్ ముందర ఆందోళన



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలని తక్షణమే లైసెన్స్ ఇవ్వాలని గత 4 28 రోజుల నుంచి నిరసన దీక్ష చేస్తున్నారు. ఆ సమస్యను పరిష్కరించాలని ఈరోజు తిరుమల తిరుపతి పరిపాలన భవనం ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి బాలసుబ్రమణ్యం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎస్ జయచంద్ర టి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తులు లైసెన్స్ ఇవ్వాలని ఇవ్వాలని గత 428 రోజుల నుంచి నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం టిటిడి పాలకమండలి పట్టించుకోవడం లేదు. అనేకసార్లు అధికారుల చుట్టూ విన్నతులు చేసిన ఏమాత్రం పట్టించుకోకుండా పెడుతున్నారు. 30 కుటుంబాలు అన్నమో రామచంద్రాన్ని ఆకలితో అలమటిస్తున్నారు. వారి కుటుంబాలన్నీ వీధిన పడినాయి. కనికరించాల్సిన పాలకులు వారి చెవులకు కనులకు నిరసన దీక్ష కనపడలేదని ప్రశ్నించారు. వర్షాల సైతం లెక్కచేయకుండా నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. టిటిడి యాజమాన్యం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించుకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మి బుజ్జి ఉపాధ్యక్షులు వేణు గోపాల్, శ్రీవారి మెట్లు యూనియన్ నాయకులు చిట్టిబాబు యుగంధర్ చిరంజీవి ప్రకాష్ పెంచలయ్య రామ్మూర్తి మల్లికార్జున గోపి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి ఆలయంలో గోపూజ



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 22):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం మరియు గోశాలలో బుధవారం అత్యంత వైభవంగా గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు తాటిపల్లి ఈశ్వర్ ఆధ్వర్యంలో గోమాతను పసుపు, కుంకుమలతో అలంకరించి పూజించారు. అనంతరం ఆలయ పూజారి మంత్రోచ్ఛారణల మధ్య భక్తులు గోమాత చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తాటిపల్లి ఈశ్వర్ మాట్లాడుతూ... ప్రతి హిందువు గోమాతను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గోపూజ కార్యక్రమం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.....



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 22:** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మం, పసపుల గ్రామాం దగ్గర లో అనాకూలం గోకులం-గోశాల జరిగిన గోపూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు "శ్రీ"చిట్టెం రాంమోహన్ రెడ్డి"లి గారు మరియు మక్తల్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎ.మహిపాల్ రెడ్డి, మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, మక్తల్ టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,మారుతి గౌడ్,.నాయుడు,జుట్ల.సాగర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా జాగ్రత్త పడండి.

### నగరపాలక సంస్థ కమిషనర్,ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి:** వర్షాల వలన తిరుపతి నగరంలోని అండర్ బ్రిడ్జిల్లో వర్షపు నీరు నిలవకుండా తగుచర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ , ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. వర్షాలతో నగరంలోని డి.ఆర్. మహల్, ఆర్.సి.రోడ్డు, బాలాజీ కాలనీ అండర్ బ్రిడ్జిల ను బుధవారం ఉదయం పరిశీలించి అండర్ బ్రిడ్జిల కింద వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు మోటార్లతో పంపింగ్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ ఎస్.కె.బాబు, డి.ఈ. మహేష్, ఇంజినీరింగ్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షులుగా లొట్టి శ్రీను



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 22:** నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బి. దుర్గారావు నియామక పత్రం బుధవారం లొట్టి శ్రీను కు అందజేశారు. ఈ సందర్భంగా లొట్టి శ్రీను మాట్లాడుతూ 11 బిసి కులాలతో కూడుకున్న తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షులుగా నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు జిల్లాలో తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి ని అభివృద్ధి పరచడానికి అహర్నిశలు కృషి చేస్తూ నా వంతు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బి. దుర్గారావు కు, ప్రధాన కార్యదర్శి కే. యుగంధర్ కు, రాష్ట్ర కార్యదర్శి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సమన్వయకర్త వన్నెం శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పట్టణ బాట"



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల భాగంగా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన విద్యుత్ పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ పట్టణ బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద విద్యుత్ వినియోదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇనుప వైర్లు పై బట్టలు గాని ఇతరత్రా ఆరబెట్టుకోకూడదని అలా చేయడంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకాను ప్లాస్టిక్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేసుకొని బట్టలు గాని ఆరబెట్టుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు గానీ ఇతరత్రా ప్రమాదంలో జరిగిన వెంటనే విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ అధికారులు 24/7 అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ADE జవహర్ లాల్, నాయక్ రాంజీ, ఏఈ. సతీష్, అనూష, ప్రకాష్. ఉదయ్, శ్రీనివాస్, ప్రసాద్. మాజీ కౌన్సిలర్ ACS. రాజు, మాజీ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ యం.డి. సెమియోద్దీన్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ కేదారేశ్వర గౌరీ వ్రతం.

**ప్రత్యేక పూజల్లో మేకల మాధవి.. తిరుమల రెడ్డి దంపతులు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం:** మండలంలోని రాయల చెరువు పేటలోని మాజీ సర్పంచ్ మేకల మాధవి ఆమె భర్త తెలుగు దేశం పార్టీమండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి దంపతులచే వారి స్వగృహంలో దీపావళి పండుగ పురస్కరించుకొని మంగళవారం అర్చకులు శ్రీ మాడభూషి ప్రదీప్ అయ్యంగార్ శాస్త్రోక్తంగా శ్రీ కేదారేశ్వర గౌరీ వ్రతం కార్యక్రమంనిర్వహించారు ముందుగా ఆదర్శ దంపతులు మేకల మాధవి తిరుమల రెడ్డి అమ్మవారి కంకణం కట్టుకుని భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు ఇంటి ఆవరణలో అమ్మవారిని పసుపు ముద్దతో ధనలక్ష్మీ దేవి ప్రతిమను ప్రతిష్ఠించి, బంగారు ఆభరణాలు,పట్టువస్త్రాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ అమ్మవారికి ధూపదీపాలతో నైవేద్యాలు సమర్పించి కేదారేశ్వర వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం కేదారేశ్వర వ్రతం నిర్వహించడంవల్ల జరిగే మంచిని వివరంగా కేదారేశ్వర వ్రతం కథను చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు తమ మొక్కులు తీర్చుకున్నారు

## పేకాట రాయులపై కేసు నమోదు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 22 :**పేకాట ఆడుతున్న ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు... మండలంలోని పెద్ద కొండా మరి పంచాయతీ పెద్ద కొండా మరి బోయకొండ వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కనే ఒకల కోళ్ల ఫారం నందు పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది వెంటనే పి.ఎస్.ఐ మణికంఠేశ్వర్ రెడ్డి సిబ్బందితో సరళి వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేశారు ఈ దాడిలో ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 52 పేక ముక్కలు రూ 10,140లు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

# మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ పర్యటన విజయవంతం

- రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు
- మాజీ సైనికుల భవన నిర్మాణ పనులు పరిశీలన
- రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర,జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా, మాజీ సైనికులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :**గుంటూరు, బాపట్ల మరియు పల్నాడు జిల్లాల లోని మాజీ సైనికుల సమస్యలపైన మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అందుతున్న సంక్షేమం పైన వాకబు చేస్తూ, గుంటూరు లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క స్టేట్ కమిటీ చేసిన పర్యటన విజయవంతం అయినట్లు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. తమ పర్యటన లో భాగంగా గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయాన్ని మరియు మాజీ సైనికుల వైద్యశాల అయినటువంటి ECHS పాలిక్లినిక్ ను సందర్శించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర కమిటీ గుంటూరు పర్యటన లో భాగంగా గుంటూరు, బాపట్ల మరియు పల్నాడు జిల్లాల లోని పలు అసోసియేషన్ ల ప్రతినిధులు స్టేట్ కమిటీ ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి, పర్యటనలో భాగస్వాములు కాగా, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గుంటూరుకు చేరుకోలేని కొన్ని అసోసియేషన్ ల ప్రతినిధులు ఫోన్ ల ద్వారా స్టేట్ కమిటీకి తమ యూనియన్ ల విషయాలను జిల్లాలో జరుగుతున్న పరిస్థితులను తెలియ జేశారు. గుంటూరు జిల్లా పర్యటనలో భాగంగా, గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయానికి చేరుకోగా, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా, సైనికులకు/ మాజీ సైనికులకు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు తమ కార్యాలయంలో అందిస్తున్న సేవల గురించి వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, ఉమ్మడి గుంటూరు జిల్లా లోని జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు పని తీరు అద్భుతంగా ఉందని తెలియ జేశారు. ముఖ్యంగా గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు ప్రాంగణంలో మాజీ సైనికుల కోసం షుమారు రెండు కోట్ల తొంబై రెండు లక్షల (2,92,00000/బి)రూపాయల తో భారీగా నిర్మిస్తున్న సైనిక్ ఆరామ్ ఘర్ నూతన భవన నిర్మాణ పనులను జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా మరియు సూపరింటెండెంట్ ఆనందరావు లతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బృందం పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరిచారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం గుంటూరు లో ఇంత పెద్ద నిర్మాణాన్ని చేపడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు ఆంధ్రప్రదేశ్ రాజ్య సైనిక్ బోర్డు వారికి అదేవిధంగా ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న కేంద్ర సైనిక్ బోర్డు వారికి కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు తాండ్ర ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికుల కోసం నిర్మిస్తున్న సైనిక్ ఆరామ్ ఘర్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చాకచక్యంగా వ్యవహరిస్తూ కలెక్టర్ స్థాయి అధికారులకు కూడా వాస్తవాలను, అవశ్యకతలను తెలియ జేసి, జిల్లాసైనిక్ వెల్ఫేర్ కార్యాలయానికి అద్భుతమైన నూతన మార్గాన్ని కూడా మంజూరు చేయిస్తున్న గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా కు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తో పాటు స్టేట్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న వార్ విడోస్ కు సైతం ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా కు మాజీ సైనికుల కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర అన్నారు. జిల్లాలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యల పై జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారులతో స్టేట్ కమిటీ బృందం ముచ్చటించారు.అద్భుతమైన పని తీరుతో సేవలు అందిస్తున్న గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బందికి అభినందనలు తెలియ జేసి, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా ను దుస్సాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. అనంతరం రాష్ట్ర కమిటీ బృందం మాజీ సైనికుల వైద్యశాల అయినటువంటి ECHS పాలిక్లినిక్ ను సందర్శించి, పాలిక్లినిక్ అధికారి శ్రీ చైతన్య కు పుష్ప గుచ్ఛాన్ని అందించారు. మాజీ సైనికుల కు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీ కోరగా, వెంటనే ఏలాంటి సమస్య ఉన్నా పరిష్కరించటానికి సిద్ధంగా ఉన్నట్లు పాలిక్లినిక్ ఇంచార్జి అధికారి శ్రీ చైతన్య తెలపగా రాష్ట్ర కమిటీ సంతృప్తిని వ్యక్త పరిచారు. కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సూరెడ్డి శివకుమార్, గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నజీర్ అహమ్మద్, ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, పొన్నూరు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మస్తాన్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ జనరల్ సెక్రెటరీ నరసింహం, గుంటూరు అసోసియేషన్ ట్రెజరర్ పి ప్రసాద్, మొహమ్మద్ గౌస్ మరియు స్థానిక గుంటూరు అసోసియేషన్ మాజీ సైనికులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కృపవల్లే చద్ది కార్యక్రమం



- మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్
- అయ్యప్ప స్వామీ లకు చద్ది కార్యక్రమం ప్రారంభించిన అన్నం

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతోనే గత 21 సంవత్సరాలుగా చద్ది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నానని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా శ్రీ పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మాలదారులకు చద్ది కార్యక్రమాన్ని అన్నం సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. మొదటిగా అన్నం సతీష్ ప్రభాకర్ అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పడి వెలిగించి చది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ చద్ది కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నప్పటికీ ఎందరో కృషి ఈ కార్యక్రమంలో ఉందన్నారు. ఆర్థికపరంగా తాను చూసుకుంటున్నప్పటికీ తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు చద్ది కార్యక్రమం ప్రతిరోజు ముగిసే అంతవరకు ఎందరో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వామివారి సేవలో లీనం అవుతున్నారు అన్నారు.వారందరి సహకారంతో గత 21 సంవత్సరాలుగా ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మాలధారులకు చద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని చెప్పారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉన్నంతకాలం తాను విజయవంతంగా చద్ది కార్యక్రమాన్ని కొనసాగిస్తానని వివరించారు. 41 రోజులపాటు చద్ది కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చది కార్యక్రమంలో సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బుర్లె రామ సుబ్బారావు, గురు స్వామి సుబ్బారావు, బిజెపి మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి నియోజకవర్గ బాధ్యులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా బ్లడ్ క్యాంప్ విజయవంతం

- సమాజ సేవకులు మోపర్తి జాన్ జన్మదిన సందర్భంగా 200 మంది యువత రక్తదానం
- హర్షం వ్యక్తం చేసిన బాపట్ల ఆర్డిఓ, డి.ఎం.హెచ్.ఓ
- సమాజ శ్రేయస్సుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని కితాబు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది . కర్లపాలెంలోని కేర్ క్యాంపస్ నందు బుధవారం 200 మంది యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. నీడ్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ రక్త దాన శిబిరాన్ని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, కర్లపాలెం, బాపట్ల తహసిల్దార్లు షాకీర్ పాషా, సలీమా ప్రారంభించగా.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ రక్తదాతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఆర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమాజ సేవకులు మోపర్తి జాన్ ను అభినందించారు. సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు జరగడం అభినందనీయం అన్నారు. డిఎంహెచ్ ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభిస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. సమాజ సేవకులు మోపర్తి జాన్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి అనుహ్య స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిస్సి జోసఫ్, మిషన్స్ డైరెక్టర్ స్టీవ్ కాలిన్స్, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పూర్ణచంద్ర ,సాంబశివ రెడ్డి , బ్యూలా లివింగ్ స్టన్ , ల్యాబ్ టెక్నీషియన్ బుజ్జిబాబు, అంటరాని నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక , దళిత నాయకులు పరమానంద కుమార్, ఆర్మీ విజయ్, కర్లపాలెం మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, అజీమ్ ఖాన్, టిడిపి నాయకులు పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
23 అక్టోబర్ 2025


# సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

- నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- మిగిలిన నల్ల బర్లీ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని వినతి
- నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కృషి పట్ల ఎమ్మెల్యేకి అభినందనలు
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు
- పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరికి హామీ
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బేటీ అయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో ప్రజలు,రైతుల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో అభివృద్ధి పనులు చేస్తున్న తీరు పట్ల సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రతిపాదనలను ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా బర్లీ పొగాకు రైతులను ఆదుకునే చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా కష్టాల్లో ఉన్న నల్లబర్లీ పొగాకు రైతులకు భరోసా కల్పిస్తూ, ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు.ఇంకా రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు, ఆ మొత్తాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడును కోరారు.

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

రాష్ట్రంలో ప్రతి రైతు పంటకు గ్యారంటీ లభించేలా సీఎం కృషి చేస్తున్నారని ఏలూరి పేర్కొన్నారు. “బర్లీ పొగాకు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో, ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించడం రైతు కుటుంబాలకు ఊరట ఇచ్చింది.ఇది ప్రభుత్వ రైతు సంక్షేమానికి అంకితభావానికి నిదర్శనం” అని అన్నారు. చీరాల నుంచి మోటుపల్లి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ రహదారి పూర్తయితే తీరప్రాంత పర్యాటకాభివృద్ధికి, మత్స్యకారుల రవాణాకు, వ్యాపారానికి ఊతమిస్తుందని తెలిపారు. మార్టూరు మండలంలోని కొలలపూడి, వలపర్ల, బొల్లాపల్లి గ్రామాలు, చిన్నగంజాం మండలంలోని కడవకుదురు, రాజు బంగారు పాలెం, ఇంకొల్లు మండలంలోని కొణికి గ్రామాల్లో 33 కెవి సబ్ స్టేషన్లు నిర్మించాలని అభ్యర్థించారు. విద్యుత్ సరఫరా సమస్యలు అధికంగా ఉన్న ఈ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పడితే గ్రామీణ విద్యుత్ స్థిరత్వం పెరుగుతుందని ఆయన వివరించారు.ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు మండల కేంద్రాల్లో ఆటో నగర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సీఎం చంద్రబాబును కోరారు. యువత ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడి ఉన్నందున పరిశ్రమల అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. అలాగే మార్టూరు యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్ పరిధిలోకి, ఇంకొల్లు చిన్నగంజాం మండలాలను ఇంకొల్లు సర్కిల్ పరిధిలోకి, పర్చూరు, కారంచేడు పోలీస్ స్టేషన్లను కలిపి పర్చూరు సర్కిల్ గా ఏర్పాటు చేయాలని సూచించారు.పర్చూరు నియోజకవర్గ పరిధిలో బకింగ్‌హామ్ కాలువను అంతర్గత జలమార్గంగా Inland Water System అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రవాణా, పర్యాటకం, నీటిపారుదల రంగాలకు పెద్ద ఊతమవుతుందని తెలిపారు. మార్టూరు మండలం నాగరాజుపల్లిలోని ఏపీఐఐసీ పార్క్ సమీపంలో చెరువును అభివృద్ధి చేసి ఎంఎస్ఎంఈ పార్క్ కు అనుసంధానించాలని కోరారు.మార్టూరు మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన అభ్యర్థించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని మూడు మండలాలు బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో, మరో మూడు మండలాలు చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నందున పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 11 పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సీఎంను కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాల్స్, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో సుమారు 5000 వేల ఎకరాల ఇనాం, ఎస్టేట్ ల్యాండ్స్ సమస్య అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమస్య పరిష్కారానికి అడుగులు పడ్డాయని, సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. పర్చూరు, మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని, మార్టూరు మండలంలోని వలపర్ల, చిన్నగంజాం మండలంలోని పెద్దగంజం, మోటుపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.ముస్లిం మైనారిటీ వర్గాల కోసం షాదీ ఖానాలు, ఈద్గాలు, బరియల్ గ్రౌండ్స్ కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్టూరు మండల పరిధిలోని రాజుపాలెం డొంక నుంచి జయంతినగర్ చర్చి వరకు సుమారు 3 కిలోమీటర్ల రహదారి, మార్టూరు–కొణిదేన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పర్చూరు నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైందని, వరద కాలువలు సరిగా లేకపోవడం వల్ల తుఫానులు, వర్షాకాలంలో పంటలు నీటమునుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. సుమారు 40 కిలోమీటర్ల డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికరించి రైతాంగానికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే ఏలూరి సూచించిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోలు పై అవగాహనా సదస్సు



**నేటి సాక్షి,నల్లబెల్లి అక్టోబర్ :** నల్లబెల్లి మండల సమాఖ్య కార్యాలయంలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కమిటీలకు నిర్వహణ మార్గదర్శకాల పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ, నాన్ ఫారం డిపిఎం దాసు ముఖ్య అతిధులుగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రైతు తెచ్చిన సన్న ధాన్యానికి A (గ్రేడ్) క్వింటాలుకు 2389 రూపాయలు. దొడ్డు రకానికి C (గ్రేడ్) 2369 రూపాయలు గా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది అన్నారు. అలాగే ప్రతీ రైతు తాను తెచ్చే ధాన్యం తాలు, చెత్త, మట్టి లేకుండా, తేమ శాతం 17లోపు ఉన్న ధాన్యాన్ని తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాల లో ఈ రకమైన సౌకర్యాలు ఉండాలన్నారు. కేంద్రాలు అన్నీ నీరు నిల్వకుండా ఉన్న ప్రదేశంలో ఉండాలి. ఎగువ ప్రాంతం లో ఉండాలి. ఒక ఎకరం కంటే ఎక్కువ విస్తీర్ణం లో ఉండాలి. మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి. తత్కాలిక టాయిలెట్ ఉండాలి. కరెంట్ సౌకర్యం ఉండాలి. రవాణాకు సౌకర్య వంతం గా ఉండాలి అని చెప్పారు.అలాగే ప్రతీ రైతు హార్వెస్టర్ తో కోయించినప్పుడు మెషిన్ యొక్క RPM 18 నుండి 20 లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ సెంటర్ లో మహిళలే తప్పకుండా నిర్వహఉంచాలి అన్నారు. ప్రతీ రైతు తన యొక్క ధాన్యాన్ని తప్పకుండా ప్యాడీ క్లీనర్ ను ఉపయోగించి తాలు లేకుండా తూర్పార బట్టుకొని తేమశాతం 17 కు లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది. అలాగే గోనె సంచులు కేంద్రం నుండి బయటకు ఇవ్వకూడదు. రైతు తన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకు వచ్చినప్పుడు మాత్రమే, ఆ ధాన్యానికి AEO వ్యవసాయ అధికారి టోకెన్ ఇచ్చిన తర్వాత మాత్రమే గోనె సంచులు ఇవ్వబడతాయి అన్నారు. సెంటర్ నిర్వాహకులు తప్పని సరిగా తగిన రికార్డులు నిర్వహించాలి అన్నారు. నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం 17 లోపు,తాలు /చెత్త 1శాతం,మట్టి/రాళ్ళు 1శాతం,పక్వానికి రాని గింజలు 3శాతం,రంగు మారినవి/ మొలకెత్తినవి 5శాతం, మిశ్రమ గింజలు 6శాతం ఉండాలి అన్నారు. చివరిగా వారి ధాన్యం కొనుగోలు కమిటీ వారు అందరూ ఎటువంటి లోటు పాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కోశాధికారి మౌనిక, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, CC లుయాకుబ్, సాంబయ్య, వెంకట్, కవిత, సుజాత, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల APM లు ఈద రమేష్,కందిక సుధాకర్ పాల్గొన్నారు.

# అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండండి

- సచివాలయ సిబ్బందితో బుధవారం కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అల్పపీడనంతో కురుస్తున్న వర్షాల్లో నగరంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే సాయం అందించేందుకు అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందితో బుధవారం కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన ఇంకా రెండు రోజులు నగరంలో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సాయం అందించేందుకు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యాలయంలో 24గంటల పాటు టోల్ ఫ్రీ నంబర్లు 0877 222356776, 9000822909 లో అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు. వర్షాల వలన త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలనీ తెలిపారు. ఎక్కడైనా నీటి కలుషితం జరిగితే సరఫరా ఆపి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్లు గుంతలు పడితే, వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మురికినీటి డ్రైనేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని తెలిపారు. ఎక్కడైనా మ్యానహోల్ ఓపెన్ చేస్తే బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపైన చెత్త కుప్పలు, బురద తొలగించి బ్లీచింగ్ వేయాలని తెలిపారు. ఎక్కడైనా చెట్లు పడేలా ఉన్నా, విద్యుత్ అంతరాయం ఏర్పడినా కంట్రోల్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు. పురాతన భవనాల్లో నివాసం



ఉండొద్దని ప్రజలకు సూచించారు.

# విదేశాలకు వెళుతున్న మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన భరత్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 22 :** ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ కి16 మంది ఎంపీ ల బృందంతో ఆంధ్ర ప్రదేశ్ నుండి యువనేత రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విదేశీ పర్యటన వెళుతున్న సందర్భంగా వారిని హైదరాబాదులోని స్వగృహం నందు ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రవిచంద్రా రెడ్డి వైయస్సార్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రజకు చేసిన సేవలే ఇంతటి గుర్తింపును తెచ్చాయి అని కొనియాడారు, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్ళాలి అని రాష్టానికి దేశానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తీసుకువస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటి నాయకులు పుంగనూరు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో ఉండటం అదృష్టం గా భావిస్తున్నాం అన్నారు

# హెూంగార్డు మహేష్ సేవలు అభినందనీయం

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పదవీ విరమణ పొందిన హెూంగార్డు అధికారి మహేష్ ను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.“సుదీర్ఘ కాలం పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించిన హెూంగార్డు మహేష్ గారి సేవలు ఎంతో అభినందనీయం. హెూంగార్డుగా మహేష్ పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివి.పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశిస్తున్నాను.”అని జిల్లా ఎస్పీకె. నారాయణ రెడ్డి మహేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ గారికి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ ఆర్ ఐ డేవిడ్ జిల్లా హెూం గార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా, తదితర అధికారులు పాల్గొన్నారు

# 40 కుటుంబాలకి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా..

**క్యాంప్ కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..**



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 22 :** కూసుమంచి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసాను 40 కుటుంబాలకు క్యాంప్ కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.. మునిగేపల్లి,ఆగ్రహారం, నేలపట్ల ,గట్టుసింగారం, రాజుపేట, నాయకన్ గూడెం,పాలేరు,బోజ్యతండా,కూసుమంచి,గంగబండ తండా,బొడమీడ తండా, జీళ్ళచేరువు, చింతల.తండా,కొత్త తండా, చేగొమ్మ, ముత్యాల గూడెం, పోచారం, బోడియ తండా , పుర్యాతండా,చింతాల తండా, గ్రామాల్లో అందజేశారు.. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఈ సహాయం మానవతా మనసుకి మారుపేరుగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు.. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు సిడిసి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి , కూసుమంచి మాజీ ఎంపీటీసీ మదాసు ఉపేందర్, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్, సోషల్ మీడియా బోయిన సాయి, ఆయా గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతియే నా ధ్యేయం

- **నక్కల కాలనీ కి ఆపన్నహస్తం అందించిన దాత డాక్టర్ రమేష్ నాథ్**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు తిరుచానూరు సమీపంలోని కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్నటువంటి నక్కల కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉండడం మూలంగా నక్కల కాలనీ వీధుల్లో మోకాళ్ల లోతు నీళు నిలిచిపోయి ఇళ్లలోకి నీళ్లు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం చూసి చలించిన పి4 పథకం ద్వారా నక్కల కాలనీ ని దత్తత తీసుకున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల వారిని ఆదుకునేందుకు బుధవారం నక్కల కాలనీ చేరుకున్న ఆయన మాట్లాడుతూ దత్తత తీసుకున్న నక్కల కాలనీక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే లక్ష్యంతో వెన-ంవెంటనే నేను జిల్లా అధికారులకు ఫోన్ చేసి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొగ్రిమేకల దేవరాజులను కాలనీ కి పంపించి అక్కడి ప్రజలకు కావాల్సినటువంటి నిత్య,అత్యవసరాలను తీర్చడంతో పాటు అధికారుల తక్షణ సహకారంతో నక్కల కాలనీ చేరిన నీటిని బయటికి వెళ్లేలా జెసిబి యంత్రాలను ఉపయోగించి బయటకు నీటిని తోడి పోసి అక్కడి ప్రజలకు నివాస యోగ్యం గా చేయడమే కాకుండా కాలనీలో నివసిస్తున్న వృద్ధులు, వికలాంగులు,బాలింతలు,గర్భిణీలు ,దినసరి పూసల ను అమ్ముకునే కూలీలు అందరికీ దాదాపు 300 మందికి హోటల్ నుంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసి సమాజంలో అందరూ సమానం గా జీవించాలని , నేను దత్తత తీసుకున్న కాలనీ ని అభివృద్ధి పథం లో చూపడమే నా జీవిత సంకల్పం అని కాలనీ అభివృద్ధికి నాకు అన్ని వేళలా సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకి జిల్లా పంచాయితీ అభివృద్ధి అధికారి సుశీలా దేవికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మా ఇళ్లలోకి నీరు చేరాయని తెలిసిన వెంటనే మా కాలనీ ను దత్తత తీసుకున్న దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల స్పందించినటువంటి తీరు మాకు అందిస్తున్న సహాయం ఈ జన్మకి మేము మరువలేమని కాలనీ నాయకులు రాజ్ కుమార్, శీను,శంకర్, గరామణి తదితరులు తెలియ జేశారు.మధ్యాహ్నం ఆహార పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుంచి ధనుంజయ నాయుడు,డాక్టర్ సుధాకర్ నాయుడు, డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నల మునుగోలు కేంద్రం మాదాపూర్ లో ఏర్పాటు



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్ ):** మండలంలోని మాదాపూర్ గ్రామంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం మాదాపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్నలు దళారులకు అమ్మి మోసపోవద్దని మార్క్ఫెడ్ ద్వారా అమ్మి రైతులు లబ్ధి పొందాలని ఆయన కోరారు రైతులు తమ పంటను నమోదు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకె అమ్ముకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొమ్మెర రవీందర్ రెడ్డి కోరారు

# ఘనంగా కేంద్ర హోంశాఖ అమిత్ షా పుట్టినరోజు వేడుకలు.




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తిరుపతి స్థానిక గాంధీ రోడ్డు లో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయల్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ అమిత్ షా 61వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక గాంధీ రోడ్డులో కస్తూరిబా గాంధీ కేంద్ర చైర్మన్ డాక్టర్ పి సి రాయల్ స్థానికులకు కేక్ కట్ చేసి మిఠాయిలు , అనంతరం 1000మంది పేద ప్రజలకి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి లీగల్ అడ్వైజర్ అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:** రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరలించే బస్సులను సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్నాయని, ఇది విద్యార్థుల ప్రాణాలకు ముప్పు అని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ తనిఖీలు నిర్వహించి, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే స్కూల్ మేనేజ్‌మెంట్‌లను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే బస్సుల స్థితిగతులు తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. "విద్యార్థుల భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎటువంటి రాజీ ఉండరాదు" అని మీసాల లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

# విద్యార్థికి ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 22 :** యూ/14 కబడ్డీ నేషనల్ టీం కు సెలెక్ట్ కావడం జరిగింది. నోబుల్ టాలెంట్ హై స్కూల్ పూర్వ విద్యార్థికీ జి..వికాస్ / చెన్నయ్య కరెస్పాండెంట్ అనిల్ కుమార్ సార్ నవనీత మేడం గారు స్కూల్ స్టాప్ అందరూ కలిసి సన్మానం చేశారు & వీటి అనిల్ కుమార్ రెడ్డి కబడ్డీ స్కిల్స్ గురించి వివరించడం జరిగింది భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను.

# మక్తల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యం




**మంత్రి వాకిటి శ్రీహరి గారి పర్యటనలు**

**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 22 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో మంత్రి వాకిటి శ్రీహరి గారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కాచువార్ నుండి ఎడవల్లికి 3.8 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డును ₹2.40 కోట్ల వ్యయంతో మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో రాబోయే 15 రోజుల్లో కోర్టు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 3,600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అవి పూర్తికాగానే మరో 3,000 ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పేదవారికి ప్రతిరోజు సన్నబియ్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలో 4,600 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని తెలిపారు. కేవలం మక్తల్ నియోజకవర్గంలోనే వరి రైతులకు ₹57 కోట్ల బోనస్ చెల్లించామని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల సంచులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ₹4,680 కోట్ల వ్యయంతో మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి లక్ష ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి వివరించారు. మక్తల్ పట్టణంలో 35 ఎకరాల భూమిలో ₹250 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మక్తల్–నారాయణపేట రహదారిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు అందేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి గ్రామంలో పశువుల దవాఖానలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అన్ని మండలాల్లో ₹46 కోట్ల వ్యయంతో ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో "ఇద్దరు పిల్లల నిబంధన" ఎత్తివేతపై కేబినెట్ తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని – వచ్చే ఏడాది గుజరాత్ నుండి కాకుండా స్థానికంగా విత్తనాలు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 234 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# రైతుల ఉసురు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు - కప్పాటి పాండురంగా రెడ్డి**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ..... మొక్కజొన్న రైతులు దళారుల బారిన పడుతున్నారు. మొక్కజొన్నకు మంచి గిరాకీ ఉండడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 80వేల ఎకరాల్లో రైతులు సాగు చేసారు. మొక్కజొన్న పశువులు, కోళ్ల దాణాకు ఎక్కువగా వినియోగించడంతో ఎక్కవ డిమాండ్ ఉండడం వల్ల జిల్లా వ్యాప్తంగా మెట్టు, వర్షాధారంగా సాగు చేస్తున్న పల్లం భూములలో మొక్కజొన్నను రైతులు సాగు చేస్తున్నారు. వారం రోజుల క్రితం నుంచి కోత దశకు రావడంతో రైతులు మొక్కజొన్న కోసేసి నూర్పిడి చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. వర్షాలు కురవడంతో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో రైతులు కల్లంలోనే పంటను వ్యాపారాలు, రైతులకు అమ్మేస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న దళారులు, వ్యాపారాలు తక్కువ ధరకు



కొనుగోలు చేసి నిలువునా రైతులను దోపిడీ చేస్తున్నారు. మొక్కజొన్నకు ప్రభుత్వం గిట్టు బాటు ధర రూ. 2,300 ప్రకటించింది. అయినప్పటికీ కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కెంద్రాలు ఏరాటు చేయకపోవడం తో దళారులు, వ్యాపారులు క్వింటాలు మొక్కజొన్న రూ. 1900 నుంచి రూ. 2వేలు వరకు కొనుగోలు చేసి డబ్బులకు వాయిదాలు వేస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా రావడం లేదని. నిల్వ చేసేందుకు అవకాశం లేకపోవడం వల్లకూడా దళారులకు అమ్మేస్తున్నారు అన్నారు. రైతుభరోసా, రుణమాఫీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు సమయానికి విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేకపోయింది.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయలేకపోతోంది.. రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల వ్యథలు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు. ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2,400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేసారు కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు.రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎంపీ

- **చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుని మర్యాద పూర్వక కలిసిన టిడిపి రాష్ట్ర సాంకేతిక నిపుణులు బండి రాజా**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావుని టీడీపీ రాష్ట్ర సాంకేతిక నిపుణులు శ్రీ బండి రాజా మర్యాదపూర్వకంగా కలిశారు ప్రజా సంక్షేమం కోరి ఎన్డీఏ సర్కార్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని ప్రజలకు చేరువ చేస్తూ ప్రజాప్రతినిధిగా ప్రజా సేవకు అంకితమై.., ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషి.., ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన సేవా భావాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేస్తున్న టీడీపీ రాష్ట్ర సాంకేతిక నిపుణులు శ్రీ బండి రాజా ని ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు మరీ ముఖ్యంగా ప్రజల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న సంస్కరణలు,తాజా



అంశాలను సుదీర్ఘంగా చర్చించుకున్నారు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు టీడీపీ రాష్ట్ర సాంకేతిక నిపుణులు శ్రీ బండి రాజా గారు.. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి" "ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం" Public-Private Partnership లేదా "కొనుగోలు శక్తి సమానత్వం" Purchasing Power Parity విధానాన్ని, సాంకేతిక రంగంలో నవ్యాంధ్రాను అగ్రస్థానంలో నిలిపేందుకు తీసుకొచ్చిన ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే తదితర అంశాల పై వారు సమీక్షించుకున్నారు. గొప్ప సంకల్పంతో పనిచేస్తున్న గౌరవనీయులు శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు, మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గార్ల చిత్తశుద్ధిని,వారి ఆశయాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని శ్రీ బండి రాజా గారికి సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
23 అక్టోబర్ 2025



# పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేనిది

- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేనిది.
- పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి.




**నేటి సాక్షి వికారాబాద్ :** పోలీస్ ఫ్లాగ్ డే పురస్కరించుకుని బుధవారం పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పరిగి సబ్ డివిజన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే శ్రీ రామ్ మోహన్ రెడ్డి హాజరుఅయినారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ ఫ్లాగ్ డే అనేది మనందరికీ గర్వకారణమైన దినమని అన్నారు. "సమాజానికి రక్షణగా నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేనిది. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనం. రక్తదానం చేయడంలో పోలీసులు ముందుండడం ఎందరికో ఆదర్శం. ఈ రక్తదానం ద్వారా అనేక మంది నిరుపేదలకు, అత్యవసర వైద్యం అవసరమైన వారికి కొత్త జీవితం లభిస్తుంది. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, వారిపై ప్రజలకు మరింత విశ్వాసం పెరగడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయి. పరిగి నియోజకవర్గ ప్రజల తరపున పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను," అని ఆయన అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి రక్తదాతలను, పోలీస్ అధికారులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "పోలీస్ ఫ్లాగ్ డే అనేది విధి నిర్వహణలో దేశం కోసం, ప్రజల శాంతి భద్రతల కోసం ప్రాణాలర్పించిన అమ-రవీరుల త్యాగాలను స్మరించుకునే పవిత్ర దినం. వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాము. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని నిలబెడుతుంది. అత్యవసర సమయాల్లో, ప్రమాదాల్లో, వైద్య చికిత్సల్లో రక్తం అవసరం ఎంతో ఉంది. అలాంటి గొప్ప కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు. పోలీస్ వ్యవస్థ నిత్యం ప్రజలకు అండగా ఉంటుందని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొంటుందని ఎస్పీ తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ గారు, పరిగి సబ్ డివిజన్ డీస్పీ శ్రీనివాస్ పరిగి సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గన్నేరువరంకు అదనపు బస్సు సౌకర్యం కల్పించాలి



మంత్రి పొన్నంకు పుల్లెల జగన్, రాము విజ్ఞప్తి

**నేటి సాక్షి గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్ ):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు పుల్లెల జగన్ మోహన్, గన్నేరువరం మండల బిజెపి నాయకుడు పుల్లెల రాము రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కలిసి గన్నేరువరం మండల కేంద్రానికి అదనపు బస్సులు వేయాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి గన్నేరువరం మండల కేంద్రానికి ప్రస్తుతం రెండు బస్సులు మాత్రమే నడుస్తున్నవని, అందులో ఒకటి పొత్తూరు మీదుగా గన్నేరువరంకు, మరొకటి గుండ్లపల్లి మీదుగా గన్నేరువరంకు నడుస్తున్నవని, రెండు బస్సులు సరిపోక ప్రయాణీకులు అనేక అవస్థలు పడుతున్నారని తెలియజేశారు. 60 మంది ప్రయాణించే బస్సులో వంద మందికి పైగా ప్రయాణీకులు ప్రమాదకరంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించవలసిన వస్తోందని, మండలంలోని ఖాసింపేట మానసాదేవి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో బస్సులో ప్రయాణికులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని తెలిపారు. కావున కరీంనగర్ నుండి పొత్తూరు మీదుగా ఒక బస్సు, కరీంనగర్ నుండి గుండ్లపల్లి మీదుగా ఒక బస్సు అదనంగా వేయించగలరని మంత్రికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి విద్యార్థుల, ప్రయాణికుల ఇబ్బందులను తీర్చడానికి, గన్నేరువరం మాధాపూర్ ఖాసింపేట మైలారం చొక్కారావుపల్లి గ్రామాల సౌకర్యం కోసం అదనపు బస్సులు వేయడానికి పరిశీలిస్తామని మంత్రి తెలియజేశారని పుల్లెల జగన్ పేర్కొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



- రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- స్కావెంజర్స్ అమౌంటును విడుదల చేయాలి.
- టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం.

**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెంటనే గ్రాటివిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు గత మూడు నుంచి నాలుగు సంవత్సరాల వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కొందరు ఆవేదనతో మరణిస్తున్నారని, కొందరు ఇండ్ల నుండి పారిపోయే పరిస్థితి ఏర్పడిందని, అదేవిధంగా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు గాని, డిఏ బకాయిలు గాని జిపిఎఫ్ బకాయిలు గాని తదితర వాటన్నింటినీ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకరి కోసం అందరం అందరికోసం ఒకరం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఎఫ్డబ్ల్యుఎఫ్ లో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలో గల వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. వికారాబాద్ మండలంలో టి యస్ యూటిఫ్ మంచి ఆదరణ లభించిందని అన్నారు. జిల్లా కలెక్టర్ స్కావెంజర్ వేతనాలు విడుదలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెంటనే విడుదల చేయాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్. వికారాబాద్ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల పరిశుభ్రత కొరకు నియమించిన సర్వీస్ పర్సన్ల జీతాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫే జిల్లా అధ్యక్షులు సి హెచ్ వెంకట్ రత్నం డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించిన ప్రకారం 30 మంది విద్యార్థులు వరకు పాఠశాలలకు రూ 3000, 31 నుండి 100 వరకు విద్యార్థులు ఉన్న రు 6000, 100 నుండి150 వరకు విద్యార్థులు ఉన్న రు 8000,ఆపైన ఉన్నవారికి రూ. 18,000 నెలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశి ఆదేశించినప్పటికీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గత సంవత్సరము మూడు నెలల కు సంబంధించిన పారితోషము విడుదల చేసి ఈ సంవత్సరము గత సంవత్సరానికి సంబంధించిన నిధులు ప్రతి పాఠశాలకు 3000 చొప్పున ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలకు పై విధంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు తదితరులు పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ స్కావెంజర్ వేతనాలు విడుదలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెంటనే విడుదల చేయాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్. వికారాబాద్ జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల పరిశుభ్రత కొరకు నియమించిన సర్వీస్ పర్సన్ల జీతాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు దౌల్తాబాద్ మండల టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమంలో నమోదులో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించిన ప్రకారం 30 మంది విద్యార్థులు వరకు పాఠశాలలకు రూ .3000, 31 నుండి 100 వరకు విద్యార్థులు ఉన్న రు 6000, 100 నుండి150 వరకు విద్యార్థులు ఉన్న రు 8000,ఆపైన ఉన్నవారికి రూ. 18,000 నెలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశి ఆదేశించినప్పటికీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గత సంవత్సరము మూడు నెలల కు సంబంధించిన పారితోషము విడుదల చేసి ఈ సంవత్సరము గత సంవత్సరానికి సంబంధించిన నిధులు ప్రతి పాఠశాలకు 3000 చొప్పున ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలకు పై విధంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా ఆఫీసు బేరర్స్ నీలమ్మ, బాబురావు,బసప్ప, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.రాములు, తిరుపతయ్య జిల్లా కమిటీ సభ్యులు వినోద్ కుమార్, నరేష్ మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ప్రభాకర్, మండల నాయకులు నర్సింలు పాల్గొన్నారు.

# రాయల చెరువు ను పరిశీలించిన అధికారులు

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) సూచనల మేరకు రామచంద్రపురం మండల స్థాయి అధికారులు వర్షాభావ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా రాయల చెరువు 30% మాత్రమే నీరు నిల్వ ఉంది. ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. రాయలచెరుకు ఎలాంటి ప్రమాదం లేదు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాచారం అందిస్తాము అని అధికారులు తెలిపారు. రామచంద్రపురం మండలంలో వర్షం కారణంగా ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తాహశీల్దార్ 9491077030 ఫోన్ కి సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ యూ మధుసూదన్ రావు కోరారు.

# శానం కుసుమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 22 :** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన శానం కుసుమ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు కోరారు.. గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కుసుమ కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. శానం కుసుమ క్యాన్సర్ , మెదడు సంబంధించిన వ్యాధులతో బాధపడుతుంది.. చికిత్స కొరకు అప్పుల పాలై తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కనీసం చికిత్స కొరకు చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం వలన ఆ కుటుంబం పడే బాధ వర్ణాతితం . ప్రభుత్వం తక్షణమే స్పందించి కుసుమ చికిత్సకు అయ్యే ఖర్చును భరించటంతో పాటు వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు . తీవ్ర అనారోగ్యం పాలై, ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే రాజకీయ నాయకులు కూడా సహాయం చేయక పోగా కనీసం పరామర్శించకపోవడం బాధాకరం అన్నారు.. మంత్రి పొంగులేటి ఇప్పటికైనా స్పందించి క్షణం కుసుమ కుటుంబానికి ప్రభుత్వం చేత సాయం అందించాలని కోరారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకట్ రెడ్డి, పిట్టల వేణు తదితరులు ఉన్నారు.

# అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన యోధుడు...కొమరం భీం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీం అని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బిసి జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ లు అన్నారు. కొమరం భీమ్ 124వ జయంతి సందర్భంగా పట్టణంలోని మెరెడ్డి రాంచంద్రరెడ్డి గ్రంథాలయంలో భీం చిత్రపటానికి పూలదండ వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజన బిడ్డల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు కొమరం భీం అని చెప్పారు. నిజాం నవాబుల పాలనలో రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకుడు కొమరం భీమ్ అని చెప్పారు. జల్ జంగల్, జమీన్ నినాదం ఇచ్చి అడవి బిడ్డలకు ఐక్యం హక్కులను సాధించారని పేర్కొన్నారు. బానిస సంకెళ్లను తెంచడం కోసం ఉద్యమించి జీవితాన్ని త్యాగం చేసిన వీర తెలంగాణ యోధుడని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సుధాకర్, రమేష్, మధు, బాలరాజు, పండు, సురేష్, సత్యనారాయణ, సీతారాం, సైద తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
గురువారం
23 అక్టోబర్ 2025

# కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డాక్టర్స్




- సరైన వైద్యం అందించడం లో వైఫల్యం చెందిన గైనకాలజిస్ట్, ఇతర డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి.
- నిపుణులను నియమించక పోవడం వల్ల అవి నిరుపయోగం.
- ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ల ఆరోపణ.

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్):** ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో ఉన్న వైద్యులు పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.సింగరేణి లో కార్మికుల కు సరైన వైద్యం అందించక వారి ప్రాణాలతో వైద్యులు చెలగాటం ఆడుతున్నారని, కార్మికుల కు వైద్యం అందించడం లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ లపై యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటీయుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు డెలివరీ కోసం వచ్చిన గర్భిణీ కి సకాలంలో సరైన వైద్యం అందించక పోవడం వల్ల గర్భస్థ శిశువు మరణించిందని, దీనికి కారణం హాస్పిటల్ గైనకాలజిస్ట్ అని ఆరోపించారు. ఏరియా హాస్పిటల్ లో లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు ఉన్నా నిపుణులు లేక పోవడం వల్ల అవి నిరుపయోగం గా ఉంటున్నాయని, వైద్య పరికరాలు పని చేసే విధంగా నిపుణులను నియమించి కార్మికుల కు మెరుగైన వైద్యం అందించాలని గత ఏడాది వైద్యాధికారులకు, సింగరేణి యాజమాన్యం కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. గర్భిణీ కి సకాలంలో ఏరియా హాస్పిటల్ లో స్కానింగ్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు విలువైన వైద్య పరికరాలు నిర్వహించే వైద్య నిపుణులు లేకపోవడం వైద్య పరీక్షల కోసం ప్రైవేటు స్కానింగ్ సెంటర్స్ కు పంపడం వల్ల గర్భస్థ శిశువు మరణానికి ఇదొక కారణమని ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ ని కనీసం డ్యూటీ డాక్టర్ లు కూడా పరీక్షించకుండా నిర్లక్ష్యం చేసి వైద్యం అందించక పోవడం విచారకరమని మండి పడ్డారు. సింగరేణి లో కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి చేసి లాభాలు తీసుకువస్తే అట్టి లాభాలను సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కార్మికుల కు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఏఐటీయుసి పలు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు, యాజమాన్యం కార్మికుల కు అందించే వైద్యం పై సరైన చర్యలు చేపట్టక పోవడం వల్ల సింగరేణి లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో జరిగిన గర్భస్థ శిశువు మరణానికి కారణమైన గైనకాలజిస్ట్ డాక్టర్ లపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలను నిర్వహించే విధంగా వైద్య నిపుణులను వెంటనే నియమించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏఐటీయుసి డిమాండ్ చేశారు. ఇంకా సమావేశంలో ఏఐటీయుసి నాయకులు దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, బి.సంతోష్ రెడ్డి , నందిని నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**నేటి సాక్షి జగిత్యాల (పురెళ్ల బాపు):** జగిత్యాల రూరల్ పోలీసులు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసారు. ఈ ముఠా లో 4 గురు మహారాష్ట్ర చెందిన దొంగలు గా గుర్తించారు.ఈ దొంగల ముఠా జగిత్యాల, నిజామాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో చోరీలకు పాల్పడిన దొంగలు గా అనుమానిస్తున్నారు.ఈ ముఠా నుంచి 24.5 గ్రాముల బంగారం, రూ.19 వేల నగదు, ఓ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్.


# పురుగుల మందు దుకాణాలను తనిఖీ...

చేసిన జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 22 :** కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో వరి కోతలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రైతులతో విత్తన రకం, దిగుబడి ఎరువుల వాడకం మొదలగు అంశాల గురించి చర్చించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని ఎరువుల , పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు అందరూ ఎరువులు పురుగుమందులు , విత్తన చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని, లైసెన్స్ నందు పి.సీలు ఓ ఫామ్స్ ను పొందుపరచాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సందర్శించి , రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు నవీన్, రవీందర్, వంశీకృష్ణ ,సౌమ్య ,ప్రియాంక , రైతులు పాల్గొన్నారు.

# జువ్వాడి సూర్య రావు జ్ఞాపకార్థం వైకుంఠ రథం అందజేత



**నేటి సాక్షి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో కి.శే. జువ్వాడి సూర్య రావు జ్ఞాపకార్థం తన కూతురు తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ జడ్జ్ జస్టిస్ జువ్వాడి శ్రీదేవి, అల్లుడు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు తిమ్మాపూర్ గ్రామానికి విరాళంగా బుధవారం వైకుంఠ రథం అందజేశారు. వారి వెంట కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణారావు, తిమ్మాపూర్ సింగల్ విండో చైర్మన్ సాయిని సత్యన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగాల హరీష్ గౌడ్, అడెపు వరుణ్, కడారి సంపత్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

- పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో అట్టహాసంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు



**నేటి సాక్షి:పాముల పాడు అక్టోబర్ 22 :**ఈరోజు పాములపాడులోని, జిల్లా పరిషత్ హైస్కూల్ ఆటల మైదానంలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఆహ్లాదకరంగా, ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి-ఎన్.చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి- బాలాజీ నాయక్ లు హాజరై, క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్‌మాస్టర్- శ్రీధర్ రెడ్డి, వ్యవహరించగా, మండల కోఆర్డినేటర్ & పిడి- రాజశేఖర్ క్రీడాకారులను సమన్వయపరిచారు.ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ "విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో ఎంతో అవసరం. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పిస్తోంది. 'స్పోర్ట్స్ కోట కింద ' ఉద్యోగాలు వస్తున్నాయి. అలాగే మెగా డీఎస్సీ వంటి నియామకాలలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. మీరు బాగా ఆడి మండలానికి మంచి పేరు తెచ్చి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

**ఈ సందర్భంగా పిడి & మండల కో ఆర్డినేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ**

విభాగాల వారీగా వివిధ పోటీలలో గెలుపొందిన వారి వివరాలు ఫలితాలు ఈ విధంగా ఉన్నాయన్నారు.బాయ్స్ కబడ్డీ (అండర్-17)లో లింగాల జడ్పీ హైస్కూల్ కు, బాయ్స్ కబడ్డీ (అండర్-14)లో తుమ్మలూరు జడ్పీ హైస్కూల్ కు, గర్ల్స్ కబడ్డీ (అండర్-17)లో జాయింట్ విన్నర్స్ గా జడ్పీ హైస్కూల్ పాములపాడు %ం% లింగాల జడ్పీ హైస్కూల్ లకు, గర్ల్స్ కబడ్డీ (అండర్-14)లో పాములపాడు జడ్పీ హైస్కూల్ కు, బ్యాడ్మింటన్ (అండర్-17 %ం% అండర్-14)లో పాములపాడు ఏపీఎంఎస్ కు, బ్యాడ్మింటన్ (ఇంకో విభాగం అండర్-17 %ం% అండర్-14)లో తుమ్మలూరు జడ్పీ హైస్కూల్ కు, చెస్ (అండర్-14 %ం% అండర్-17 %-% బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీలలో పాములపాడు ఏపీఎంఎస్ కు, యోగ (అండర్-17)లో తుమ్మలూరు జడ్పీ హైస్కూల్ కు, యోగ (అండర్-14)లో వేంపెంట జడ్పీ హైస్కూల్ కు, అథ్లెటిక్స్:- షాట్ పుట్ లో మిట్టకందాల హైస్కూల్ కు,200 మీటర్స్ విభాగంలో 1వ, 2వ స్థానాలు లింగాల హైస్కూల్ కు, గర్ల్స్ 100 మీటర్స్ విభాగంలో 1వ, 2వ స్థానాలు పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు ద్రాక్షాయిని, మల్లికా,డి.రవి, శ్రీను, స్వామి శేఖర్, రామకృష్ణ, నాయుడు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామ్మూర్తి, చైర్ పర్సన్ పద్మావతి, మండలంలోని, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, క్రీడాస్ఫూర్తితో పోటీలను విజయవంతం చేయడం జరిగింది.

# బ్యాంక్ లలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన %ఊ×% బ్యాంక్, %చీజు%% అశోక్ థియేటర్ పక్కన %ఖచీ×ూచీ% బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న %ఐణఖీజ% బ్యాంక్ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ రమేష్ కూడా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు.సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సీసీ టీవీ కెమెరాలు బ్యాంకుల భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ సూచించారు.



# రోడ్లపై మక్కలు, వడ్లు అరబెట్టవద్దు

రుద్రంగి ఎస్సై బి. శ్రీనివాస్...




**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ )** రైతులు రోడ్లపై మక్కలు, ధాన్యం ఆరబెట్టవద్దని రుద్రంగి ఎస్సై బి. శ్రీనివాస్ తెలిపారు. రుద్రంగి మండలంతో పాటు ఉమ్మడి మానాల పరిధిలో ఇటీవల రైతులు తమ మక్కలను రోడ్లపై ఆరబెడుతున్నారని, ఇది సరికాదన్నారు. ఎస్సై బి. శ్రీనివాస్ రైతులకు బుధవారం పలు సూచనలు చేశారు. రైతులు కష్టాన్ని, వారి శ్రమను గౌరవిస్తూ రైతు సోదరులు దేశానికి అన్నదాతలని, కానీ రహదారులపై మక్కలు, వడ్లు ఆరబెట్టడం వలన వాహనదారులు జారిపడటం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఈ ప్రమాదాల్లో బాధితులు కూడా మన రైతు కుటుంబాల సభ్యులే అవుతున్నారని వాపోయారు. రహదారులు ప్రజా వినియోగానికి చెందినవని, వాటిపై వస్తువులు లేదా పంట, మక్కలు, ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే అది భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్-2023) సెక్షన్ 281, 285, 106(1),125(ఎ) ప్రకారం శిక్షార్హులని అన్నారు. అందువల్ల ప్రజలందరూ ముఖ్యంగా రైతు సోదరులు తమ పంటలను రోడ్లపై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలు ఆరబెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యత అని రహదారులను ప్రమాదరహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

# కొమరం భీమ్- "జల్, జంగిల్, జమీన్"-ఒక జీవన తత్వం

## కొమరం భీమ్ జయంతి వేడుకలు




**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 22):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కొమరం భీమ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేగోళం రిషి మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనది. ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేక పోయాయి. అయితే, తెలంగాణలో కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది. ఆయన మాటల్లో"జల్, జంగిల్, జమీన్"అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి. 1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్ను, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించింది. అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బద్దం రవీందర్, అన్నడ మైపాల్, వెంకటేష్, కొమురయ్య, ఎల్లయ్య, మహేందర్, వంశీ రెడ్డి, మధుచారి, శంకర్ కీర్తన్ యువశక్తి యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్, నితిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# కుంరం భీం జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



- కుంరం భీం,ఎడ్ల కొండు 125వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు

**నేటి సాక్షి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ :**రోజు ఆసిఫాబాద్ మండలం రౌట సంకపల్లి గ్రామంలో జరిగిన కుంరం భీం,ఎడ్ల కొండు గారి 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా స్థానిక గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు, BRS నాయకురాలు మర్సకోల సరస్వతి గారు పాల్గొన్నారు. జెండా పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం కుంరం భీం,ఎడ్ల కొండు గారి విగ్రహాలకు దండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గిరిజన తెగల హక్కుల కోసం, జల్-జంగల్-జమీన్ కోసం పోరాడిన కుంరం భీం,ఎడ్ల కొండు గార్ల ఆదర్శాలను ప్రస్తుత పాలకులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు."ఆయన చూపిన మార్గంలో,హక్కుల పరిరక్షణ కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం మనమంతా ఐక్యంగా పోరాడాలి. కుంరం భీం గారి, ఎడ్ల కొండు గారి ఆశయాలను నిజం చేయడమే మనం వారికి అందించే నిజమైన నివాళి" అని యువతకు పిలుపునిచ్చారు."కుంరం భీం జన్మించిన ఈ రౌట సంకపల్లి గ్రామానికి మరింత గుర్తింపు తెచ్చేందుకు, వారి చరిత్ర భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా కృషి చేయాలి" అని అన్నారు ఈ కార్యక్రమంలో DD రమాదేవి, సిడం అర్జు మాస్టర్, మాజీ సర్పంచ్ కిష్టయ్య గారు,గారు,సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, అరిగేలా నాగేశ్వర్ రావు, బలరాం నాయక్, గుణవంత్ రావు, కుంరం భీము వారసులు కుంరం వెంకటేష్ కుంరం రాము కుంరం సితారాం కుంరం అంబారావ్ పెద్దలు, యువకులు, మహిళలు మరియు వివిధ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరికి చెరువు ఎఫ్‌టిఎల్‌లో భారీ అక్రమ నిర్మాణం






- ఇరిగేషన్,హైడ్రా,రెవెన్యూ శాఖల మౌనమే అనుమానాస్పదం
- స్థానికుల ఫిర్యాదులపై చర్యలేని అధికార యంత్రాంగం

**నేటి సాక్షి గాజులరామారం , అక్టోబర్ 22:** గాజులరామారం పరిధిలోని మహాదేవపురం ప్రాంతంలో ఉన్న పరికి చెరువు ఎఫ్‌టిఎల్ లో భారీ స్థాయిలో అక్రమ భవన నిర్మాణాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి. హెచ్ఎండిఏ లేక్స్ రికార్డుల్లో స్పష్టంగా చెరువు హద్దుల్లోగా ఉన్నప్పటికీ, అధికారుల నిష్క్రియత వల్ల పర్యావరణానికి ప్రమాదం ముంచుకొస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు

చెరువు పరిధిలో భవన నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు పలు మార్లు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే, వారు కేవలం హైడ్రా అధికారులను పంపించి ఒకట్రెండు నోటీసులు జారీ చేయడమే తప్ప, తగిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని స్థానికులు మండిపడుతున్నారు. "చెరువులు కాపాడడం ప్రభుత్వ బాధ్యత అయితే, ఇక్కడ మాత్రం చెరువు భూములే నిర్మాణాలకు కేటాయింపవుతున్నాయి. అధికారులు చేతులు దులుపుకుంటే చెరువులు మిగిలేవా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## చేతులు దులుపుకున్న ఇరిగేషన్ శాఖ

ఈ విషయం మీద ఇరిగేషన్ అధికారులను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా, స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం, ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణం నిషేధితమని, అయినా భవనాలు నిర్మించబడుతుండటాన్ని చూసి కూడా "సమస్యను పరిశీలిస్తాం" అంటూ నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## - పర్యావరణానికి ముప్పు

చెరువుల ఎఫ్‌టిఎల్‌ను ఆక్రమించడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వకు అడ్డంకులు ఏర్పడతాయి. దీని ఫలితంగా స్థానిక భూగర్భ జలాలపై ప్రభావం, వరద ముప్పు పెరగడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ప్రజల విజ్ఞప్తి: చెరువులు కాపాడండి

"ఇకనైనా ఇరిగేషన్, రెవెన్యూ, హైడ్రా శాఖలు కదిలి చెరువు ఎఫ్‌టిఎల్‌ను కాపాడాలి. చెరువులు కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం అవుతుంది" అని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ఫిర్యాదులకు స్పందించి, అక్రమ నిర్మాణాలను అరికట్టి చెరువును రక్షించాలనే డిమాండ్ మరింత బలపడుతోంది.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో పాల్గొనాలి.

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపు.



**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ /తెలంగాణారిసింగ్ అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# సోషియల్ మీడియాలో వార్తకు స్పందించిన ఎమ్మెల్యే థామస్

## ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకున్న వైనం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీరంగరాజపురం మండల పరిధిలోని పెద్ద తయ్యూరు హరిజన వాడలో నివాసం ఉంటున్న జయమ్మ పూరి గుడిసె వర్షానికి కూలిపోయింది దీంతో తమ కుటుంబంతో ఆమె రోడ్డుపై నిలిచారు స్థానికులు సోషియల్ మీడియాలో పూరి గుడిసె కూలి దిక్కుతోచని స్థితిలో వికలాంగుల బిడ్డలతో రోడ్డుపై నిలిచిన విజయమ్మ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు సమాచారాన్ని తెలుకున్న వెంటనే స్పందించి గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆమెకు ప్రభుత్వం తరపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తమ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు సకాలంలో స్పందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కి రుణపడి ఉంటాం... పెద్ద తయ్యూరు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిసిన వెంటనే ప్రభుత్వం ద్వారా విజయమ్మకు 50 వేల రూపాయలు చెక్కును అందిస్తాం అలాగే ఎన్టీఆర్ గృహ కల్పన కింద ఇల్లు మంజూరు చేస్తాం ... ప్రభుత్వం ద్వారా విజయమ్మ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు భారీ వర్షం కారణంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఆరు మండలాల్లో ఎక్కడ ఏం జరిగినా వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ కార్యాలయానికి ఈ o91 90300 38417 కి తెలియజేస్తే వెంటనే వారికి ఏ విధంగా సహాయం కావాలన్నా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఒక ప్రకటనలో తెలిపారు...

# ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ కోఆర్డినేటర్‌గా.. నాగరిగారి

## సత్కరించిన రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:** ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నేషనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన నాగరిగారి ప్రియతమన్నకి ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ,ఆయనను గృహంలోనే శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వడ్డేమోని దర్శన్,సోలిపేట అనంతరెడ్డి,కాడిగళ్ళ శేఖర్,కట్టెల శేఖర్,గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ప్రియతమన్న నియామకం పార్టీకి గౌరవప్రదమైన ఘనతగా పేర్కొన్నారు నాయకులు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఉచిత గుండె పరీక్షల శిబిరానికి విశేష స్పందన

- పాములపాడులో కర్నూలు గౌరిగోపాల్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత గుండె పరీక్షల శిబిరానికి విశేష స్పందన




**నేటి సాక్షి:పాములపాడు అక్టోబర్ 22 :** పాములపాడు మండల కేంద్రంలో, గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ ఆధ్వర్యంలో కర్నూలు గౌరిగోపాల్ హాస్పిటల్ వారి ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య బృందం వారు వచ్చిన రోగులకు గుండె వైద్య నిపుణులు డాక్టర్.ప్రణయ మొలక గుండె సంబంధించిన బీపీ టెస్ట్ లు, షుగర్ టెస్ట్ లు, గుండె సంబంధించిన రోగులకు ఛాతీలో నొప్పి, గుండె దడ, మరియు, ఈసీజీ, యాంజియో గ్రామ్ పరీక్షలు నిర్వహించారు. నడుస్తున్నపుడు ఆయాసం వచ్చిన కానీ, ఛాతీలో నొప్పి ఉన్న కానీ, వారందరికీ తగిన విధంగా పరీక్షలు చేసి తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా గౌరీ గోపాల్ హాస్పిటల్ డాక్టర్.ప్రణయ మాట్లాడుతూ జాగ్రత్తలు, సూచనలు ముఖ్యంగా ధూమపానం (మత్తు) ఆల్కహాల్ కి యువత దూరంగా ఉండాలన్నారు. ఇప్పుడు ఉన్న సమాజంలో చాలా చోట్ల యాక్సిడెంట్లు, మరియు రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయన్నారు. యువత మత్తు పదార్థాలు, ధూమపానం వల్ల జరిగే నష్టాలు మరియు కుటుంబాలు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆయిల్ ఫుడ్ నీ తక్కువ తీసుకొవాలన్నారు. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉన్న కూడా ఈ గుండె కు హానికరంగా ఉంటుందన్నారు. నడుస్తున్నపుడు ఛాతీలో నొప్పి వచ్చినపుడు కూడా ఈ సమస్య ఉంటుందన్నారు. గుండె దడ మరియు ఇలాంటివి వచ్చినప్పుడు మనం భయ పడకూడదని దైర్యంగా ఉండాలన్నారు. ప్రతి రోజు కనీసం 6 లీటర్ల నీరు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు యోగ, వాకింగ్ నడక వలన అన్ని అవయవాలు కూడా చాలా మెరుగ్గా పనిచేస్తాయన్నారు. గుండె సంబంధించిన రోగులకు సిగరెట్లు, ఇతరత్ర చెడు అలవాట్ల వలన, ఏమి ఉన్న కానీ ఊబకాయం వలన, రోజు వ్యాయామం చేగోడం వలన, మాంసాహారాలు తగిన మోతాదులో తీసుకోకపోవడం వలన, వాటి వలన అదికంగా కొవ్వు పేరుకొని, ఈ గుండెకు హని కలిగిస్తాయన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్న రోజుల్లో ఎక్కువ గుండె, హార్ట్ ఎటాక్. వలన చిన్న పెద్దా తేడా లేకుండా వస్తున్నాయన్నారు. మనం రోజు చేసే పనుల అధిక వత్తిడి వలన ఆరోగ్యం గురించి పట్టించుకోకపోవడంతో అనారోగ్యం పాలవుతారు అన్నారు.మనం మన శరీరానికి కొంచెం నిద్ర కూడా చాలా అవసరం అని, వత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. మనము ప్రతిరోజూ మంచినీళ్లు బాగా త్రాగాలని, తగిన వ్యాయామం చేయాలని సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది. ఈరోజు వైద్య శిబిరానికి చాలా మంది వచ్చి వారి అనారోగ్య సమస్యలు వైద్యులకు చూపించుకోవడం జరిగింది. ఏమైనా టెస్ట్ ల ద్వారా గుండె సంబంధిత రోగం ఎక్కువ అనిపించిన వారికి కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ కి రెఫెర్ చేయడం జరిగింది. ఈ క్యాంపులో మండల ప్రజలు తమ ఆరోగ్యాలను చూపించుకోవడం, మరియు చాలా మంచి స్పందన రావడం జరిగిందని డాక్టర్.ప్రణయ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ కుమారుడు %ဒ% నాయకులు- ఏం.రాజశేఖర్, ఆయుర్వేద హాస్పిటల్ అటెండర్ మేకల.రవి, కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ స్టాఫ్ నర్సులు- ప్రియాంక, హరిత, శిరీష, మార్కెటింగ్ మేనేజర్-మురలీమోహన్, పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరా కార్యక్రమంలో పాల్గొన్న.. ప్రేమ్ కుమార్ గౌడ్

అమరవీరుల దినోత్సవం సందర్భంగా కమిషనర్ అవినాష్ మహంతి రక్తదాన శిబిరం ఏర్పాటు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 22:** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల కేంద్రానికి చెందిన.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..హైదరాబాద్ గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనర్ కార్యాలయం వద్ద అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఏర్పాటు చేసిన రక్త శిబిరా నికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ కేశంపేట్ పోలీస్ స్టేషన్ తరపున కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు ప్రేమ్ కుమార్ గౌడ్ తో పాటు దశరథ శ్రీశైలం ఆసిఫ్ కర్నాకర్ రక్త దాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులను అభినందించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

# రంగనాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ):** గుండ్లపల్లి గ్రామంలోని రంగనాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున గ్రామంలో శ్రమదానం నిర్వహించడం జరిగింది. గ్రామంలో జరగబోయేటువంటి శ్రీ రంగనాయక స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి వీధులలో చెత్తను తొలగించి అంతర్గత రహదారులను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఎంపీడీవో శ్రీ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ శ్రీ డి శ్రీనివాస్ గుండ్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం రాకేష్, గుండ్లపల్లి ఎక్స్ రోడ్ పంచాయతీ కార్యదర్శి జి రాధ సులోచన పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఎంపీడీవో రంగనాయక యూత్ సభ్యులను అభినందించారు.

# సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మంత్రి వాకిటి శ్రీహరి....

పత్తి క్వింటాలుకు ₹8,110 కనీస మద్దతు ధర అందిస్తున్న ప్రభుత్వం...



నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 22:నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారు ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్, పలు ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించామని తెలిపారు. పత్తి క్వింటాలుకు ₹8,110 కనీస మద్దతు ధర అందించబడుతుందని పేర్కొన్నారు.రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకునేందుకు 'కిసాన్ యాప్' ను పారంభించామని చెప్పారు.ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు కేంద్రానికి వెళ్లే సమయాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు.రైతులకు యాప్ వాడకంపై పూర్తి అవగాహన కల్పించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని పేర్కొంటూ, జిల్లా రైతుల కృషిని మంత్రి అభినందించారు.

# కేజీబీవీ లో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు

మండల విద్యాశాఖ అధికారి ఎం. అనూరాధ.



**నేటి సాక్షి,నల్లబెల్లి అక్టోబర్ 22 :** నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో హెడ్ కుక్ - 1. అసిస్టెంట్ కుక్ - 1.వాచ్ ఉమెన్ - 1. పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. హెడ్ కుక్ (1 పోస్ట్) పదవ తరగతి పాస్ అయి ఉండాలి. స్థానిక మండలం వారు కావాలి.వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల మధ్య మహిళలు మాత్రమే అర్హులు సామూహిక వంటలో అనుభవం ఉండాలి. అసిస్టెంట్ కుక్ (1 పోస్ట్) ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి స్థానిక మండలం వారు కావాలి వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల మధ్య మహిళలు మాత్రమే అర్హులు సామూహిక వంటలో అనుభవం ఉండాలి. వాచ్ ఉమెన్ (1 పోస్ట్) పదవ తరగతి పాస్ అయి ఉండాలి స్థానిక మండలం వారు కావాలి వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల మధ్య అనుభవం సర్టిఫికేట్ తప్పనిసరి దరఖాస్తుతో జతపరచవలసిన పత్రాలు: ఎస్ఎస్సి, లేదా 7వ తరగతి మెమో, రెసిడెన్సి, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, కులపత్రం, అనుభవ సర్టిఫికేట్, దరఖాస్తుపై ఫోటో అభ్యర్థులు తమ దరఖాస్తులను అక్టోబర్ 25, 2025 సాయంత్రం 4.00 గంటల లోపు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్. సునీత కు అందజేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.అనూరాధ తెలిపారు.

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం డిమాండ్..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 22 :** అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ముఖ్యంగా పత్తి చేల రైతులు కౌల రైతులు లకు పంటపై పెట్టిన పెట్టుబడి రాకపోగా నష్టాల బారిన పడే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని జుజ్జుల్ రావుపేట, గట్టుసింగారం గ్రామాలలో రైతులతో కలిసి పత్తి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరుగాలం శ్రమించి పంటను పండిస్తుంటే వంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాలతో భూములు మొత్తం ఊటలు పట్టి పత్తి పంట మొత్తం ఎర్రబారి పంట చేతికి రాకుండా చేలు ఆగమైపోయాయని ఈ పరిస్థితుల్లో రైతులను వ్యవసాయాన్ని కాపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఇటు పంట నష్టపోయి, కౌలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షానికి పత్తి పంట తీవ్రంగా నష్టపోయిందని, రైతులు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి పంట నష్టపోయిందని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు రూ .30 వేల రూపాయలు ప్రభుత్వం అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ లో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, చిట్టూరి వెంకన్న, రైతు సంఘం డివిజన్ నాయకులు బడేటి శ్రీను, మండల నాయకులు ఆట్లూరి శ్రీను, పందిరి వీరారెడ్డి,యల్లంపల్లి అశోక్,ప్రసాద్, శేషయ్య, సురేష్, చిట్టూరి సీతారామయ్య, రైతులు పాల్గొన్నారు

# శరణం అంటూ వచ్చే ప్రతి ఒక్కరినీ రక్షించే దైవం హరిహసుత అయ్యప్ప



స్వామియే శరణం అయ్యప్ప

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 :** మాన్య శ్రీ అరుణ్ గురు స్వామి, ముఖ్య అతిధిగా ,శ్రీనివాస్ నగర్ ధర్మశాస్త్ర దేవాలయ చైర్మన్ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి (గురుస్వామి), మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ధర్మశాస్త్ర దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి (లాలు స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల శ్రీనివాస్ స్వామి, సతీష్, హరి,.నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాస నగర్ కాలనీలో శ్రీ ధర్మ శాస్త్ర దేవాలయం నందు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప దీక్షదారులకు అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం (నిజాంపేట్ శ్రీనివాస్ నగర్) నందు, అయ్యప్ప స్వామి మలధారణ స్వాములకు 22-10-2025 నుంచి 10-12-2025 వరకు మధ్యాహ్నం 12:30 నుండి నిత్యాన్నదానం నిర్వహించబడును.ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు. మొదటి రోజు అన్నదాత శ్రీ హరిహర ధర్మ శాస్త్ర పీఠం సభ్యులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఎస్. సురేష్, డి. చెంగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,నిజాంపేట్ మాజీ సర్పంచ్ నగేష్ చారీ, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్,మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్ , సీనియర్ నాయకులు బొర్రా చందు, ఆవుల జగన్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మలధారణ స్వాములు ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 23 అక్టోబర్ 2025


# ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమవుతారు

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు.
- భారీ వర్షాలకు చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీ లోతట్టు ప్రాంతాలను మండలస్థాయి అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాని పరిశీలించారు లోతట్టు ప్రాంత ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీలోని విద్యా నగర్, కె .బి.ర్, గంగాదేవి ఎస్టి కాలనీలోని వరద ప్రభావిత ప్రాంతాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరంసప్తగిరి పంచాయతీలోని వెంకటేశ్వర కాలనీలో వర్షపు నీరు కాలువ, కరకట్ట ద్వారా ఇంటిలోకి నీరు చేరుతున్న వైనం. కాలువ సమస్యను ఎమ్మెల్యే పులివర్తి నాని అప్పటికప్పుడే పరిష్కరించడంతో ఆనందం వ్యక్తం చేసిన స్థానికులు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వాగులు వంకలు ప్రవహిస్తున్నాయని.... ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులను గుర్తించి బుధవారం తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉమ్మడి పంచాయతీలోని విద్యా నగర్, కె .బి.ర్, గంగాదేవి ఎస్టి కాలనీలోని వరద ప్రభావిత ప్రాంతాలను మండలస్థాయి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షపు నీరు రోడ్లపై మురుగు కాలువల్లో నిలబడకుండా శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పర్యటించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అని.... ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం



- రైతులకు న్యాయమైన ధర అందేలా చర్యలు-ఎమ్మెల్యే సత్యనారాయణ

**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని తోటపల్లి, మ-ంత్తన్నపేట, కల్లెపల్లి గ్రామాల్లో ఐకెపి మరియు సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను, అలాగే బెజ్జంకి మార్కెట్ యార్డ్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పాక్స్ చైర్మన్ శరత్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పులిక్రిష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, స్థానిక నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**నేటి సాక్షి, చేర్యాల: 22 అక్టోబర్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 100 ,మంది విద్యార్థులు, పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసులు నమోదు, నేరస్తులను పట్టుకోవడం, ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి, పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ గదులు మరియు సీసీ కెమెరాలు ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్ట్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధుల గురించి తదితర అంశాల గురించి, పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్లో రికవరీ,కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్.తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన ఎస్ఐలు నవీన్, షేక్ మహబూబ్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# పాకాల మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నారదాసు లక్ష్మణ్ రావు, జీవి రామకృష్ణరావు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి తండ్రి పాకాల చెల్మారెడ్డి మరణించగా, వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణరావు బుధవారం పరామర్శించారు.వారు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాడుగుల రవీందర్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతలపల్లి సంజీవ్ రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, ముక్కిస తిరుపతి రెడ్డి, హన్మండ్ల లక్ష్మారెడ్డి, ఎల శేఖర్ బాబు, దిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పిటిసి శ్రీరాములు నాయుడుకి నివాళులు

నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కార్వేటి నగరం సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీరాములు నాయుడు 8వ వర్ధంతి సందర్భంగా బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కృపా లక్ష్మి నివాళులర్పించారు. కార్వేటి నగరం మండల కేంద్రంలోని ఎంపీపీ లతా బాలాజీ నాయుడు తన నివాసంలో శ్రీరాములు నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్వేటి నగర మండల వ్యాప్తంగా సీనియర్ నాయకులు శ్రీరాముల నాయుడు చేసిన సేవలు ఎనలేనివని, పేద మధ్య తరగతి కుటుంబాల కృషికి ఎంతగానో సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయుడు, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, పురంధర్, కొల్లగుంట ఢిల్లీ, సీనియర్ నాయకులు రంగయ్య,ధనరాజ్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి...శంకరన్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఏఎస్ఆర్ శంకరన్ పదవీకాలమంతా బడుగు బలహీన వర్గాల కొరకే కృషి చేసిన మహనీయుడని సామజిక వేత్త, డాక్టర్ రాజు, విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కెఎల్ఎన్ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం కొమరం భీమ్, ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరాస్పాండెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడిన పోరాట యోధుడు కొమురం భీమ్ అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ఆధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యత్రికులను సన్మానించిన పేట ఎమ్మెల్యే.



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 22 :** నారాయణపేట పట్టణానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పవిత్ర ఉమ్రా(మక్కా) యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారిని బుధవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మక్కా యాత్ర సఫలం కావాలని,నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం,మరియు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రార్థించాలని యత్రికులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమోద్ ఖురేషి, యూత్ అధ్యక్షులు యూసుఫ్ తాజ్, పోర్ల మైనొద్దీన్, మున్వర్, అహ్మద్ లాటి,కుత్బుద్దీన్,షా నావజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనానికి ఆహ్వానం.



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 :** 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన రంగారెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ వారిని ఆహ్వానిస్తూ సంఘ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నిర్వాహకులు బాల్ రాజ్, రవి, నాయకులు వెంకటేష్, సల్లావుద్దీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి జన్మదిన శుభాకాంక్షలు

శివ నేత



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 :** ప్రజల భవిష్యత్తే ధ్యేయంగా హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా కనుమరుగైన చెరువులకు జీవం పోస్తూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శివ నేత ఈ సందర్భంగా మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ పుట్టినరోజుని తెలంగాణ ప్రజలు, డిఆర్ఎస్ మరియు హైడ్రా బృందలు పండగల జరుపుకుంటున్నాయని శివ నేత తెలియజేశారు...

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

18 గురువారం 23 అక్టోబర్ 2025


# ఫారెస్ట్ సిబ్బంది మరణానికి కారణమైన ఇద్దరు అరెస్ట్

- అడవి ప్రాంతంలో కరెంట్ తీగలతో ఉచ్చు వేసి, ఫారెస్ట్ సిబ్బంది మరణానికి కారణమైన ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్:- ఆర్.రామాంజీ నాయక్ (ఆత్మకూరు డిఎస్పి)



**నేటి సాక్షి ఆత్మకూరు అక్టోబర్-22 :** నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు- సునీల్ షెరాన్(ఐపీఎస్) సూచనలతో మరియు ఆత్మకూరు డివిజన్ డి.ఎస్.పీ- ఆర్.రామంజి నాయక్ పర్యవేక్షణలో, ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.సురేష్ కుమార్ రెడ్డి పాములపాడు పోలీసు స్టేషన్ క్రైమ్ నెంబర్- 75/2025, యు/ఎస్ 105 బి ఎం ఎస్ కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

**అరెస్టు అయిన ముద్దాయిలు వివరాలు:**

(1)తెలుగు వెంకటేశ్వర్లు, వయస్సు 24 సంవత్సరాలు, తండ్రి టి.వీరాంజనేయులు, డోర్ నెంబర్-1-ఎ, తలముడిపి గ్రామం, మిడ్తూరు మండలం, నంద్యాల జిల్లా.

(2)మాదారం సుభాష్ నాయుడు, వయస్సు 21 సంవత్సరాలు, తండ్రి బాల సుబ్బడు, వేంపెంట గ్రామం, పాములపాడు మండలం, నంద్యాల జిల్లా. కేసు పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి 18.10.2025 తేదీ, రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు భానకచర్ల%-%భానుముక్కల గ్రామాల మధ్యనున్న అడవి ప్రాంతములో, చెంగళ్ళ పడే నీటి కుంట దగ్గరలో అక్రమంగా అక్కడ ఉన్న సిమెంట్ కరెంట్ పోల్ 11 కెవి విద్యుత్ లైన్ నుండి జి-1 వైర్ సహాయంతో తీగలను లాగి, అడవి జంతువులను పట్టుకునేందుకు ఉచ్చు ఏర్పాటు చేసి, సదరు కరెంట్ తీగలతో ఉచ్చుకు తాకిన లేదా త్రొక్కిన ఏదైనా అడవి జంతువులు గాని, మానవులు గాని మరణిస్తారని తెలిసి కూడా ఉచ్చు వేయడం జరిగింది. సదరు ఏర్పాటు చేసిన వీరి చర్య వలన, అక్కడ 18.10.2025 వ తేదీన, రాత్రి- 10.40 గంటలకి విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ సిబ్బందిలో ప్రొటెక్షన్ వాచర్ అయిన కె.లక్ష్మానాయక్, జమ్మినగర్ తండా, వెలుగోడు గ్రామము లకు చెందిన దురదృష్టవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందడం జరిగింది. సదరు మృతిపై అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ అయిన వెంకటేశ్వర్లు పాములపాడు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా, క్రైమ్ నెంబర్- 75/2025, యు/ఎస్ 105 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి, ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్-ఎం.సురేష్ కుమార్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగముగా నేరస్థలములో దొరికిన మోటార్ సైకిల్ మరియు సాంకేతిక ఆధారాలతో, పక్కా సమాచారం మేరకు 22.10.2025 న నంద్యాల జిల్లా వెలుగోడు-వేంపెంట రోడ్డులో గుంతకందాల గ్రామ ఊరి బయట ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద పై ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని, పంచాయితీదారుల సమక్షంలో నేర ఒప్పుదల పొందిన తర్వాత అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టు చేసిన ముద్దాయిలను సాయంత్రం రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్(ఐపీఎస్), మరియు ఆత్మకూరు డి.ఎస్.పీ- ఆర్.రామంజి నాయక్, ఆత్మకూరు అర్బన్ సీఐ- రాములు ఈ కేసులో చాకచక్యంగా దర్యాప్తు చేసి తక్కువ కాలంలోనే ముద్దాయిలను అరెస్ట్ చేసిన ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ- కె.సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్- ఎం.వి.రమణ, కానిస్టేబుల్స్ బి.రామానాయుడు, టవేశ్వరుడు, షేక్షావలి, హొంగార్డు- శంకర్, తదితర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# పంట నమోదు పరిశీలన చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

ఎరువుల దుకాణాల్లో నిల్వలు, రిజిస్టర్ల తనిఖీ



**నేటి సాక్షి, బెజ్జంకి :** జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి బుధవారం ముత్తన్నపేట గ్రామాన్ని సందర్శించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు చేస్తున్న పంట నమోదును ఆమె పరిశీలించారు. పంటను అమ్ముకోవాలంటే తప్పనిసరిగా ఏఈవో వద్ద నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. తరువాత బెజ్జంకి లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఆమె, యూరియా మరియు డిఏపి నిల్వలను పరిశీలించి, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ బోర్డు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎరువులను కేవలం ఈ-పాస్ మెషిన్ ద్వారానే విక్రయించాలంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి బండ సంతోష్, ఏఈవో విజయ్, రైతులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్న ప్రసాధ వితరణ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బుధవారం కార్తీక మాసం ప్రారంభం పురస్కరించుకొని, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-మాధవి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి, శివ స్వామి, దుర్గా మాత, ఆంజనేయ స్వామి, వివిధ మాలధారణ చేసిన స్వాములకు అన్న ప్రసాధ వితరణ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు రెండు వేల మంది స్వాములు ఈ అన్నప్రాసధ వితరణ కార్యక్రమంలో పాల్గొని, అన్నప్రసాధాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం మండల పూజ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వలస జీవి హఠాన్మరణంతో తీవ్ర విషాదం



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** తెల్లారితే సొంతూరుకి వెళ్ళడానిక్ టికెట్ బుక్ చేసుకుని ఆనందంలో ఉన్న అతనిని మృత్యువు కాటేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన నిమ్మన రమేష్ అనే వ్యక్తి ఏడాది క్రితం ఉపాధి నిమిత్తం ఇరాక్ దేశానికి వలస వెళ్లగా బుధవారం తన సొంతూరు పెగడపల్లి కి రావడానికి టికెట్ బుక్ చేసుకోగా మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా గుండె పోటు రాగా గమనించిన మిత్రులు ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడని తెలిపారు. తెల్లారితే తమవాడు ఇంటికి వస్తున్నాడు అని ఆనందంలో ఉన్న కుటుంబ సభ్యులకు రమేష్ మరణ విని తీవ్ర విషాదంలోకి వెళ్లారు.

# "కపాస్ కిసాన్ ఆప్" పై ఇర్కిగూడెం రైతులకు అవగాహన

- మండల వ్యవసాయ శాఖ అధికారి యం.రుషేంద్ర మణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పత్తి ని సీసీఐలో అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా "కపాస్ కిసాన్ ఆప్" లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని దామరచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి యం.రుషేంద్ర మణి తెలిపారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల పరిధిలోని ఇర్కిగూడెం గ్రామంలో కపాస్ కిసాన్ ఆప్ లో రైతుల వివరాలు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని, తద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని, రైతులు స్లాట్ బుక్ ద్వారా పత్తి ని సీసీఐలో అమ్ముకోవాలని తెలిపారు. పంట నమోదులో రైతు యొక్క ఫోన్ నెంబరు కరెక్ట్ గా ఉందా లేక తప్పుగా పడిందా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి, రైతులు కోటిక సైదయ్య, సాంబ శివరావు, పరమేశ రావు, సత్యనారాయణ తదితరులు.

# జిల్లా కిషన్ మోర్చా నేత కుమారుని వివాహ ఆహ్వానం

## అందజేసిన బిజెపి నాయకులు రావుల శేషగిరి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్ రెడ్డి కుమారుడు వివాహ ఆహ్వానం పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాటు కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 22 :** పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా బుధవారం జగదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జగదేవపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను ఎస్ఐ కృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును వివరించారు. అలాగే రిసెప్షన్, పెట్రోలింగ్, క్రైమ్ ప్రివెన్షన్, సీసీ కెమెరాల పనితీరు విధానం గురించి వివరించారు. అలాగే మహిళలు, మైనర్ అమ్మాయిల మీద జరిగే నేరాలకు పోలీసు వారు తీసుకునే చర్యల గురించి వివరించారు. సైబర్ నేరాలు మా దగ్గర వినియోగము వాటి వల్ల వచ్చే సమస్యల గురించి అవగాహన కల్పించారు. స్టేషన్ కు సంబంధించిన సిబ్బంది వారు చేసే పని గురించి విద్యార్థులకు ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మిత్ర ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 22 :** నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మిత్ర ఇండస్ట్రీస్ 4 టన్ రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ పర్ణికా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి మిల్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్థానిక యువతకు ఉపాధి దొరకడమే కాకుండా ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని తెలిపారు ప్రభుత్వ పథకాల సాయంతో చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ శివన్న సైన్యం యూత్ కుర్వ మనోజ్, మసి పవన్, బండి ఆనంద్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.